
Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

సంపుటి :1 | సంచిక : 98 | హైదరాబాద్ | గురువారం | 21 -12 - 2023 | పేజీలు : 8 | రూ.4






## ఫ్యాషన్ డిజైన్ రంగంలో పోచంపల్లి చేనేతల కృషి ఎంతో గొప్పది

- గ్రామీణ ప్రాంత వృత్తులను కాపాడుకోవాలి
- పోచంపల్లి పర్యటనలో ప్రసంగించిన రాష్ట్రపతి ముర్ము
- పాల్గొన్న మంత్రులు, వివిధ శాఖల అధికారులు

**తెలంగాణ వీణ/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:** చేనేత రంగంలో జరుగుతున్న కృషి గొప్పదని, చేనేత కళను వారసత్వంగా మరొకరికి అందించడం అభినందనీయమని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.శీతకాలం విడిదిలో భాగంగా బుధవారం భూదాన్ పోచంపల్లి సందర్శనకు వచ్చిన భారత రాష్ట్రపతికి హెలిపాడ్ వద్ద రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణభివృద్ధి శాఖల మంత్రి అనసూయ సీతక్క, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య , కేంద్ర జవులి శాఖ కార్యదర్శి రచన షా, రాష్ట్ర చేనేత శాఖ కార్యదర్శి అలుగు వర్షిణ, జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జండగే, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఘన స్వాగతం పలికారు.తొలుత రాష్ట్రపతి పోచంపల్లి లోని శ్రీ రంజన్ సిల్క్ ఇండస్ట్రీ ప్రొడక్షన్ కంట్రోల్ యూనిట్స్ సందర్శించి పనితీరును అడిగి తెలుసుకున్నారు.అనంతరం తెలంగాణ ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన పేవిలియన్ థీమ్

వివరాలు 2లో



## అసెంబ్లీ సమావేశాలు

# సీఎం రేవంత్ రెడ్డి VS హరీష్‌రావు

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రభు త్వం ప్రవేశ పెట్టి శ్వేత పత్రంపై బుధవారం చర్చ వాడీవేడిగా సాగింది. తెలంగాణ అసెంబ్లీలో కాళేశ్వరం ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావుల మధ్య మాటల యుద్ధం నడిచింది. కాళేశ్వరంపై వెంటనే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, నిప్పులో కాల్చితేనే బంగారం విలువ తెలుస్తుందని ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. కొత్త సిఎంకు విషయం అర్థం కావ డానికి కొంత సమయం పడుతుందన్నారు. కాళేశ్వరం కార్పొరేషన్ కింద తీసుకున్న అప్పు కేవలం కాళేశ్వరం కోసమే ఖర్చు చేయలే దన్నారు. పాలమూరు ప్రాజెక్టుకు కూడా ఖర్చు చేశామన్నారు. మీ విజ్ఞతను వినియోగించి సంపదను సమకూర్చుకోండి, కానీ, మా మీద నెపం నెట్టి తప్పించుకోకండి అంటూ హరీష్‌రావు సూచించారు. రాష్ట్ర పరపతిని దిగజార్చకండి. రాష్ట్ర భవిష్యత్‌ను అంధకారం చేయకండి అంటూ హరీష్‌రావు హితవుపలికారు.

### హరీష్‌రావు సీనియర్ సభ్యుడు

దీనిపై సిఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ హరీశ్‌రావు ఐదుసార్లు అసెంబ్లీకి ఎన్నికైన సీనియర్ సభ్యుడని ఫస్ట్ టర్మ్‌లోనే హరీశ్‌రావు సాగునీటి మంత్రిగా పని చేశారని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తొమ్మిదిన్నర ఏళ్లుగా సాగునీటి శాఖ కెసిఆర్ కుటుంబం చేతిలోనే ఉందన్నారు. ఆర్థిక మంత్రిగా పనిచేసిన హరీశ్‌రావుకు లెక్కలపై సంపూర్ణ సమాచారం ఉంటుందని, అంచనాలు రూ.80 వేల కోట్లు అయితే లక్ష కోట్లు అవినీతి జరిగింది ఎలా అయ్యిందని హరీశ్ రావు ప్రశ్నిస్తున్నారని రేవంత్ పేర్కొన్నారు.ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేసిన హరీశ్‌రావు కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.97,4 49 కోట్లు మంజూరైతే అందులో రుణంగా రూ. 79,287 కోట్లు విడుదలైందన్నారు. ఇంకా చెల్లించాల్సింది రూ. 74,590 కోట్లు అని సిఎం రేవంత్ అన్నారు. ఈ అప్పులే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కూడా నిధులను బడ్జెట్ నుంచి కేటాయించిందని, ఆ లెక్కలను శ్వేతపత్రంలో పేర్కొనలేదన్నారు. వాటిని కూడా త్వరలో సభకు ఇస్తామన్నారు. అంతా కలిపి లక్ష కోట్లు దాటిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఎంత ఖర్చు చేశారు, ఎన్ని రుణాలు తీసుకొచ్చారో వివరాలను వెలికితీస్తామని రేవంత్ పేర్కొన్నారు.

### కాళేశ్వరం ప్రాజెక్టుపై పూర్తి అంచనాలు అడుగుతాం...


కాళేశ్వరం ప్రాజెక్టుపై పూర్తి అంచనాలు

వివరాలు 2లో

## ఒరిజనల్ గుర్తింపు కార్డు ఉంటేనే

# జీరో టికెట్

### - ఆర్టీసీ ఎండి సజ్జనార్



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** తెలంగాణలోని కొన్ని డిపోలకు చెందిన ఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్లతో ఆర్టీసీ ఎండి సజ్జనార్ బుధవారం సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆర్టీసీ ఎండి సజ్జనార్ మాట్లాడు తూ. ఉచిత బస్ ప్రయాణ సౌక ర్యానికి మంచి స్పందన వస్తోంది.ఈ పథకాన్ని మహి ళలు,బాలి కలు, విద్యార్థిను లు, థర్డ్ జెండర్లు పెద్ద ఎత్తు న ఉపయోగించుకుంటున్నారు. కొందరు మహిళలు తమ ప్రయాణ సమయంలో గుర్తింపు కార్డులు తీసుకు రావడం లేదని సంస్థ దృష్టికి వచ్చింది. గుర్తింపు కార్డుల ఫొటో కాపీలను తెస్తున్నా రని, స్మార్ట్ ఫోన్‌లలో సాఫ్ట్ కాపీలు చూపిస్తున్నారని తెలిసింది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఒరిజినల్ ఆధార్, ఓటర్, డ్రైవింగ్, తదితర గుర్తింపు కార్డులను చూపించి జీరో టికెట్లను తీసుకోవాలని మహిళలను కోరుతున్నాం.ఫొటో కాపీలలు స్మార్ట్ ఫోన్ల లో చూపిస్తే ఉచిత ప్రయా ణానికి అను మతి ఉండదు. గుర్తింపు కార్డుల్లోనూ ఫొటో లు స్పష్టంగా కనిపించాలి. చాలా మంది ఆధార్ కార్డు ల్లో చిన్నతనం నాటి ఫొటోలు ఉన్నాయి. వాటిని అప్ డేట్ చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్రానికి చెందిన మహిళలకే ఈ స్కీమ్ వర్తిస్తుంది. ఇతర రాష్ట్రాల మహిళలు విధిగా చార్జీలు చెల్లించి టికెట్ తీసుకోవాలి.అని టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్పష్టం చేశారు.అతి తక్కువ టైంలోనే ఈ స్కీంను అర్థం చేసుకుని.. చాలా చిత్తశుద్ధితో సమర్థ వంతంగా ఈ స్కీంను విజయవంతంగా

వివరాలు 2లో

## బిల్లులపై అవాస్తవాలు ప్రస్తావించొద్దు: ఉత్తమ్‌కుమార్



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ హరీశ్‌రావు చెప్పేవన్నీ అవాస్తవాలేనని ఆయన మండిపడ్డారు.రైతులకు, వ్యవసాయానికి కరెంట్ బిల్లులు కట్టమ ని ఏ చట్టం, కేంద్ర ప్రభుత్వం చెప్పలేదన్నారు. గతంలో మీ ముఖ్యమంత్రి ఇదే విషయంలో అబద్ధం మాట్లాడారని, ఇప్పుడు మీరు కూడా అదే అబద్ధం మాట్లాడుతున్నారని, తాను అప్పుడు ఆ పార్లమెంటు కమిటీ సభ్యుడిగా ఉన్నానని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బిల్లులపై పదేపదే శాసనసభలో అవాస్తవాలు ప్రస్తావించొద్దని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సూచించారు.

## తెలంగాణ ముందు అతి పెద్ద సవాల్: భట్టి



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేసే అంశానికి సంబంధించి అసెంబ్లీలో వాడివేడి చర్చ జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ వస్తే ఆత్మగౌరవంతో బతుకుతామని అంతా భావించారన్నారు. అందరి నీ ఒప్పించే కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిందని గుర్తుచేశారు. రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసాన్ని ప్రజలకు తెలిపేందుకే ఈ శ్వేతపత్రమని ఆయన తెలి పారు. నిధులు ఎలా వచ్చాయి? ఎలా దారి మళ్లాయో? అనేది తెలియాలని చెప్పారు.దేశంతో తెలంగాణ పోటీపడాలనే ఈ శ్వేతపత్రం విడుదల చేస్తున్నామన్నారు. సభ్యులంతా మంచి సూచనలు ఇచ్చారని ఆర్థిక పరిస్థితి ఓ వైపు, ప్రజల ఆకాంక్షలు మరోవైపు వున్నాయన్నారు. మన ముందు పెద్ద సవాల్ వుంది వుందని, ప్రణాళికబద్ధంగా ముందుకు

వివరాలు 2లో

## 150 మంది ఎంపీల సస్పెన్షన్‌ను

# పట్టించుకోరా?:రాహుల్




**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ:** పార్లమెంట్ నుంచి ప్రతిపక్ష ఎంపీల సస్పెన్షన్‌ను నిరసిస్తూ పార్లమెంట్ మెట్లపైన మంగళవారం ప్రతిపక్ష ఎంపీలు నిరసన తెలియచేస్తున్న సందర్భంగా తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ కల్యాణ్ బెనర్జీ రాజ్యసభ చైర్మన్ ధన్‌ఖర్‌ను అనుకరిస్తూ మిమిక్రీ చేయడంపై పెద్ద దుమారమే చెలరేగగా బిజెపి ఈ ఘటనను తీవ్రంగా ఖండించింది. కాగా..బెనర్జీ మిమిక్రీ చేస్తుండగా దాన్ని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తన సెల్‌ఫోన్‌లో వీడియో షూట్ చిత్రీకరించడం కూడా వివాదాస్పదమైంది. వీడియో చిత్రీకరించడం, ఉప రాష్ట్రపతిని అవమానించారని బిజెపి ఆరోపించడంపై రాహుల్ గాంధీని విలేకరులు బుధవారం ప్రశ్నించగా ఎవరు ఎవరిని, ఎలా అవమానించారని ఆయన ఎదురు ప్రశ్నించారు. ఎంపీలు అక్కడ కూర్చుని ఉండగా తాను దాన్ని తన సెల్‌పోన్లో వీడియో తీశానని, అది తన ఫోన్‌లోనే రికార్డయి ఉందని ఆయన చెప్పారు.ఆ దృశ్యాన్ని మీడియా నిరంతరంగా ప్రసారం చేసిందని ఆయన చెప్పారు. మీడియా వ్యాఖ్యానాలు చేసింది. ప్రధాని మోడీ వయాఖ్యానాలు చేశారు. కాని మా ఎంపీల సస్పెన్షన్‌పై ఎవరూ చర్చలు జరపరు. 150 మంది ఎంపీలను పార్లమెంట్ నుంచి గెంటేస్తే మీడియాలో చర్చ ఉండదు. అదానీపైన, రఫేల్‌పైన చర్చ ఉండదు. దర్యాప్తునకు అనుమతించడం లేదని ఫ్రాన్స్ చెప్పింది. దానిపైనా చర్చ ఉండదు. నిరుద్యోగ సమస్యపైన చర్చ ఉండదు. మా ఎంపీలు విచారంలో ఉండి అక్కడ కూర్చుంటే దానిపైన మీరు చర్చ జరుపుతున్నారు మీడియాపై రాహుల్ విరుచుకుపడ్డారు. ఎంపీల సస్పెన్షన్‌కు సంబంధించిన వార్తలను మీడియా ఎంతోకొంత చూపాలని, అది వారి బాధ్యతని రాహుల్ సూచించారు.

## మా వాళ్లు తప్పు చేసినట్లు వివరాలిస్తే

# విచారణ జరుపుతాం: పిఎం మోడీ



**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ:** అమెరికా గడ్డమీద ఖలిస్తానీ వేర్పాట ువాది గుర్‌పట్వంత్ సింగ్ పన్నున్‌ను అంతమొందించడానికి ఒక భారతీయ అధికారి, ఒక భారత జాతీయుడు కుట్ర పన్నినట్లు వచ్చిన ఆరోపణలపై ప్రధాని నరేంద్ర మోడీ మొట్టమొదటిసారి స్పందించారు. ఒక భారతీయ పౌరుడు ఏదైనా మంచి లేదా చెడు చేస్తే దాన్ని పరిశీలించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రధాని మోడీ ప్రకటించారు. లండన్‌కు చెందిన ది ఫైనాన్షియల్ టైమ్స్‌కు ప్రధాని మోడీ ఇచ్చిన ఇంటర్వూలో ఈ విషయాన్ని స్పష్టం చేశారు. ఎవరైనా తమకు ఏదైనా సమాచారం అందచేస్తే దాన్ని తప్పకుండా విచారిస్తామని ఆయన తెలిపారు. తమ దేశ పౌరుడు ఏదైనా మంచి లేదా చెడు చేస్తే దాన్ని పరిశీలించడానికి తాము సిద్ధంగా ఉన్నామని, చట్టానికి తాము ఎప్పుడూ కట్టుబడి ఉంటామని ఆయన అన్నారు.ఖలిస్తానీ వేర్పాటువాది పన్నున్ హత్యకు జరిగిన కుట్రలో భారత జాతీయుల ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వెలుగుచూసిన తర్వాత ప్రధాని మోడీ స్పందించడం ఇదే మొదటిసారి. అంతేగాక ఈ ఘటన అమెరికాతో భారత సంబంధాలపై ఏమాత్రం ప్రభావం చూపబోదని కూడా ఆయన స్పష్టం చేశారు. కొన్ని ఘటనలను దౌత్య సంబంధాలతో ముడిపెట్టడం సబబు కాదన్నది తన అభిప్రాయమని ఆయన అన్నారు. అయితే విదేశాలలో స్థావరాలు ఏర్పర్చుకున్న కొన్ని తీవ్రవాద గ్రూపులు సాగిస్తున్న కార్యకలాపాలపై భారత్ తీవ్ర ఆందోళన చెందుతున్నట్లు ప్రధాని మోడీ తెలిపారు. భావ ప్రకటనా స్వేచ్ఛ పేరిట ఈ శక్తులు వేధింపులకు పాల్పడుతూ హింసను ప్రేరేపిస్తున్నాయని ఆయన అన్నారు. భారత్, అమెరికా మధ్య సంబంధాలను వీటి ప్రభావం

వివరాలు 2లో

### ఒరిజనల్ గుర్తింపు కార్డు ఉంటేనే

# జీరో టికెట్

(మొదటి పేజీ తరువాయి)

అమలు చేస్తో న్న టీఎస్ఆర్టీసీ సిబ్బందిని ప్రశంసించారు.ఓపిక, సహనంతో విధులు నిర్వర్తిస్తూ మర్యాదపూ ర్వకంగా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చుతున్న సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.జీరో టికెట్ల విషయంలో కొందరు మహిళలు నిర్లక్ష్యం గా ఉండొద్దని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా టికెట్ తీసుకో వాలని కోరారు. జీరో టికెట్‌ను జారీ చేస్తేనే ఆ చార్జీని టీఎస్ ఆర్టీసీకి ప్రభుత్వం రీయంబర్స్ చేస్తుందని స్పష్టం చేశారు.ప్రయాణికుల రద్దీ ఎక్కువ గా ఉండే రూట్ బస్సుల్లో కొందరు ప్రమాదకర రీతిలో ప్రయాణం చేస్తున్నట్లు సంస్థ దృష్టికి వచ్చినట్లు పేర్కొ న్నారు. ముఖ్యంగా చివరి ట్రిప్పు బస్సుల్లో ఫుట్ బోర్డు ప్రయాణంతో పాటు వెనుక లాడర్ పైన ఎక్కి ప్రయాణిస్తున్నారని చెప్పారు.ప్రాణాలను పణంగా పెట్టి ఇలా ప్రయాణించడం సరికా దని, రద్దీ సమయాల్లో తమ సిబ్బందికి సహకరించాలని ప్రయాణికులను కోరారు.


### త్వరలో 2050 కొత్త బస్సులు

ప్రయాణికుల రద్దీకి అను గుణంగా కొత్త బస్సు లను అందుబాటు లోకి తీసు కురావాలని టీఎస్ ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయిం చింది. అందులో భాగంగానే నాలుగైదు నెలల్లో దాదాపు 2050 కొత్త బస్సులు అందు బాటులోకి వచ్చే ప్లాన్ చేస్తున్నాం.అందులో 1050 డీజిల్.. 1000 ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి. విడతల వారీగా ఆ బస్సులు వాడ కంలోకి వస్తాయి.అని టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు.

## తెలంగాణ ముందు అతి పెద్ద సవాల్: భట్టి

(మొదటి పేజీ తరువాయి)

పోవాల్సిన అవసరం వుందన్నారు. గత ప్రభుత్వం హయాంలో చాలాసార్లు 20 శాతం కంటే ఎక్కువగా గ్యాప్ వుందని ఆయన వెల్లడించారు. ఏ బడ్జెట్‌లోనైనా అంచనాలకు, ఖర్చుకు గ్యాప్ వుంటుందని చెప్పారు. మొదటి నుంచి వాస్తవానికి దగ్గరగా బబ్జెట్ లేదని, బడ్జెట్ అంటే అంకెల గారడీ చేశారని ఆయన దుయ్యబట్టారు.రాజస్థాన్‌లో బడ్జెట్ అంచనాలకంటే ఎక్కువ ఖర్చు చేశారని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కేంద్ర సంస్థలు ఏం తీసుకురాలేదని, వచ్చిన ఐటిఐఆర్‌ను పోగొట్టారని విక్రమార్క ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ఒక్కటే కట్టామన్నారు. ప్రజలందరికీ చూపించారని ఆయన చురకలంటించారు. ఎన్నికల కంటే ముందే మేడిగడ్డ ప్రాజెక్ట్ కుంగిపోయిందని, పదేళ్లలో ఇన్ని కోట్ల బడ్జెట్‌తో ఏం సాధించారని భట్టి ప్రశ్నించారు. మేం వెళ్లి మేడిగడ్డ చూస్తామంటే అడ్డుకుని అరెస్ట్ చేశారని, మేడిగడ్డను మళ్లీ కట్టాలని ప్రాజెక్ట్ సేఫ్టీ అథారిటీ చెప్పిందని తెలిపారు. రెండు ఫాంహౌజ్‌లను మాత్రం తెచ్చారని, మీరు కట్టిందే ఓ ప్రాజెక్ట్, అది కూడా కూలిపోయిందని సెటైర్లు వేశారు.రాష్ట్రంపై మీకంటే మాకే ఎక్కువ ప్రేమ వుందన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ కట్టింది తామేనని, దానిని కూడా మీరు వాడుతున్నారని ఎద్దేవా చేశారు. కార్పోరేషన్‌లు అప్పులు తీర్చవని, ప్రభుత్వమే అప్పు తీర్చాలన్నారు. రోజువారీ ఖర్చులకు కూడా ఒడి తీసుకోవాల్సిన పరిస్థితి వుందని, తెచ్చిన అప్పులతో బహుళార్ధక సాధక ప్రాజెక్ట్‌లు కట్టారా? అంటే అదీ లేదన్నారు. ఆర్థిక ప్రణాళిక లేకుండా రాష్ట్రాన్ని నష్టపరిచారని, గత ప్రభుత్వం కాళేశ్వరంలో వాటర్ టాక్స్ వసూలు చేస్తామని బ్యాంకులకు చెప్పిందని తెలిపారు.ఇంతచేసి బయటకు చెప్పకండి, పరువు పోతుందంటున్నారని ఆయన మండిపడ్డారు. మిషన్ భగీరథకు కూడా అలాగే చెప్పి అప్పులు తెచ్చారని ఈ వాస్తవాలు ప్రజలకు చెప్పేందుకే శ్వేతపత్రమన్నారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు 14 శాతం ఉన్న రుణభారం ఇప్పుడు 34 శాతానికి పెరిగిందని తెలిపారు. ఓఆర్ఆర్ కట్టింది తామేనని, దానిని కూడా అమ్మకానికి పెట్టారని ఎద్దేవా చేశారు. బహిరంగ మార్కెట్ కంటే వడ్డీ ఎక్కువని, మీరు చేసిన దివాళ పని సెట్ చేసుకోవడం మాకు కష్టమేనని ఆయన పేర్కొన్నారు. ఆర్థిక అరాచకత్వం ఎంతగా వుందంటే అప్పు కట్టడానికి కూడా అప్పు తేవాల్సిన పరిస్థితి వుందన్నారు. ఎపి కేడర్‌కు కేటాయించిన అధికారులను సిఎస్, డిజిపిలుగా చేశారని దుయ్యబట్టారు.పాదయాత్ర చేసినప్పుడు అందరూ స్వేచ్ఛలేదనే చెప్పారని, పదేళ్లలో ఎప్పుడైనా సభలో ఇలా నవ్వుతూ మాట్లాడుకున్నామా అని ఆయన ప్రశ్నించారు. మాకు కిరీటాలు వచ్చాయని అనుకోవడం లేదని, ఇప్పుడు కడియం శ్రీహరితో పాటు 4 కోట్ల మంది ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛ వచ్చిందన్నారు. తెలంగాణ అధికారుల మీద మీకు నమ్మకం లేదని దుయ్యబట్టారు. అధికారం వచ్చినా మా వెన్నులో భయం పెట్టుకొనే పనిచేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రతిపక్షాలను ఏనాడూ శత్రువులుగా చూడబోమని అధికారులందరితో మాట్లాడి శ్వేతపత్రం తయారుచేశామని వెల్లడించారు. సర్వీస్‌లో వున్న అధికారులు నిష్ణాతులని వారితోనే శ్వేతపత్రం రూపొందించామని ఆయన పేర్కొన్నారు.



## ఫ్యాషన్ డిజైన్ రంగంలో పోచంపల్లి చేనేతల కృషి ఎంతో గొప్పది

(మొదటి పేజీ తరువాయి)





సందర్శించి నూలు నుండి వస్త్ర ఉత్పత్తి పరిణామక్రమాన్ని తెలియజేసే చేనేత స్టాళ్లను పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన ఆచార్య వినోబా భావే చిత్రపటానికి రాష్ట్రపతి పూలమాల వేసి అక్కడ ఏర్పాటు చేసిన వినోబా భావే ఫోటో ఎగ్జిబిషను తిలకించారు. మహిళలు చరఖాలతో నూలు వడకడాన్ని రాష్ట్రపతి పరిశీలించారు.అనంతరం సభా వేదికలో పాల్గొన్నారు. చేనేత రంగంలో కృషి చేస్తున్న అవార్డు గ్రహీతలు భోగ సరస్వతి, లోక శ్యామ్ కుమార్, కూరపాటి వెంకటేశం చేనేత రంగం పట్ల తమ అనుభవాలను పంచుకున్నారు.ఈ సందర్భంగా భారత రాష్ట్రపతి ప్రసంగిస్తూ... ఈరోజు మిమ్మలనందరిని ఇలా కలవడం, మీమధ్యలోకి ఇలా రావడం చాలా సంతోషంగా ఉందని, చేనేత రంగం గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ప్రోత్సాహకారంగా ఉందని, 35 లక్షల మంది ప్రతిరోజూ తమ జీవనోపాధిని పొందుతున్నారని అన్నారు. తెలంగాణలో నేసిన వస్త్రాలు ప్రపంచంలోనే ప్రఖ్యాతి గాంచాయని, పోచంపల్లి, వరంగల్, గద్వాల, నారాయణపేట, సిద్దిపేట వస్త్రాలకు ఒక ప్రత్యేకత ఉన్నదని, వీటికి జిఐ టాగ్ రావడం జరిగిందని అన్నారు. చేనేత రంగాన్ని భవిష్యత్ తరాలకు తీసుకు వెళుతున్న మీరు నేసే చీరలను చూసి ఆనందం కలిగిందని, ఇది భారతీయ సంస్కృతిలో ఒక భాగమని అన్నారు. యూఎన్‌డబ్ల్యూటిఓ ప్రపంచ పర్యాటక రంగంలో 2021 సంవత్సరంలో పోచంపల్లి ప్రాంతాన్ని పర్యాటక గ్రామంగా ప్రకటించడం పట్ల మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతున్నానని, సంస్కృతి పరంపర పరిరక్షణను, సాంప్రదాయాలను ముందుకు తీసుకెళుతున్నారని, శాస్త్ర సాంకేతిక రంగంలో మీ కృషి ప్రశంసనీయమని, గురు శిష్య పరంపరను కొనసాగిస్తున్నారని, చేనేత రంగంలో కొత్త ఒరవడికి కృషి చేస్తున్న మీ అందరికీ అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. చేనేత రంగంలో ప్రభుత్వం చేస్తున్న కృషికి అండగా ఉండాలని అన్నారు. చేనేత రంగంలోని సమస్యలను గుర్తించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. నా ప్రాంతం నుండి కొంత మందిని ఇక్కడికి తీసుకువచ్చి చేనేత రంగం పని తీరును పరిశీలించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే అని సౌకర్యాలు వాడుకొని మీరు ఇంకా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఫ్యాషన్ డిజైన్ రంగంలో పోచంపల్లి చేనేత కార్మికులు చేస్తున్న కృషి అభినందనీయని, చేనేత కళను భావితరాలకు అందించడం కోసం మీరు చేస్తున్న ప్రయత్నం హర్షణీయని, పోచంపల్లి చేనేత కార్మికులు ఇచ్చిన సలహాలను పరిగణనలోకి తీసుకుంటాను. పోచంపల్లి అభివృద్ధికి నా వంతు కృషి చేస్తాను అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పోచంపల్లి పర్యటనలో అపశృతి

### - హెలికాప్టర్ గాలికి ఎగిరిపడిన పోలీసులు



**తెలంగాణ వీణ/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:** యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లిలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన బందోబస్తులో పోలీసులకు పెను ప్రమాదం తప్పింది. బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు రాష్ట్రపతి హెలికాప్టర్ ల్యాండింగ్ సమయంలో ఎగిరిపడ్డారు. ఈ ఘటనలో ఎల్బీనగర్ ట్రాఫిక్ ఏసిపి తో పాటు మరో ఇద్దరు కానిస్టేబుల్ లకు స్వల్ప గాయాలయ్యాయి. కాగా శీతాకాల విడిది కోసం హైదరాబాద్ కు వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి లో పర్యటించారు. ఉదయం బొల్లారంలోని రాష్ట్రపతి భవన్ నుంచి ఆమె రోడ్డు మార్గంలో హకీంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి హెలికాప్టర్లో ఉదయం 11 గంటలకు పోచంపల్లికి చేరుకున్నారు. ఈ సందర్భంగా హెలికాప్టర్ ల్యాండింగ్ సమయంలో వీచిన గాలికి అక్కడే బందోబస్తులో ఉన్న పోలీసులు ఎగిరిపడడంతో ఈ ఘటన జరిగింది.

## హాస్టల్లో మౌలిక వసతుల కోసం విద్యార్థినుల రాస్తారోకో...



**తెలంగాణ వీణ/గోషామహల్:** నిజాం కళాశాలలో పిజి ప్రథమ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినులకు సైఫాబాద్, హాస్టల్లో అరకొర వసతులు కల్పించి, సక్రమంగా భోజనం, అల్పాహారం పెట్టకపోవడంతో విద్యార్థులు ఆగ్రహంతో బుధవారం కళాశాల ప్రిన్సిపల్ కార్యాలయం ఎదుట, బషీర్ బాగ్, రోడ్డుపై బైఠాయించి రాస్తారాకో చేపట్టారు. దీంతో ఒక గంట సేపు ట్రాఫిక్‌కు తీవ్రంగా అంతరాయం ఏర్పడటంతో పోలీసులు అనేకమంది విద్యార్థులను బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. దీంతో విద్యార్థులు పెద్దఎత్తున ని నాదాలు చేయడంతో పోలీసులు విద్యార్థినీలను బలవంతంగా పోలీస్ వాహనాల్లోకి ఎక్కించారు. అంతకు ముందు విద్యార్థినులు ప్రిన్సిపల్ కార్యాలయం ఎదుట గంటన్నర సేపు ఆందోళన నిర్వహించినా, ప్రిన్సిపల్ పట్టించుకోకపోవడంతో విద్యార్థినీలు రోడ్డెక్కి రాస్తారా కో నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు విద్యార్థినీలు మాట్లాడుతూ సైఫాబాద్ హాస్టల్ లోని రెండు రూంల్లో 70 మంది ఉంటున్నారని, కనీస మౌలిక వసతులు లేవని, మంచినీరు సరపరా సక్రమంగా లేదని, బాత్రూంలు దారుణంగా ఉన్నాయని, వంట సిబ్బంది లేక టిఫెన్స్, భోజనం తామే చేసుకుని కళాశాలకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని వాపోయారు. ఉదయం చేసుకున్న టిఫెన్స్ ను మధ్యాహ్నం లంచ్‌కు, రాత్రి భోజనానికి వాడుకోవల్సి వస్తుందని కన్నీటి పర్యంతమైనారు. ఈ విషయాలపై గత 20 రోజులుగా ప్రిన్సిపల్ కు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని ఆరోపించారు. అనంతరం పో లీసు అధికారులు విద్యార్థినులు, ప్రిన్సిపల్‌తో సమావేశాన్ని ఏర్పాటు చేసి విద్యార్థినులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని ప్రిన్సిపల్ హామీ ఇవ్వడంతో విద్యార్థినులు ఆందోళనను విరమించారు.

## అసెంబ్లీ సమావేశాలు సీఎం రేవంత్ రెడ్డి VS హరీష్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వాల్సిందిగా ఆర్థిక శాఖ అధికారులను అడుగుతానని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ నుంచి చేసిన ఖర్చును కూడా వెల్లడిస్తామన్నారు. అంచనా వ్యయం రూ. 80 వేల కోట్లు కాదు. అప్పులే రూ. 97,449 కోట్లు తీసుకుంటే దాని వ్యయం అంచనా ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చని సిఎం రేవంత్ తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో నీరు రైతులకు, పరిశ్రమలకు అందుతాయన్నారు. ఏటా రూ. 5,199 కోట్లు ఆదాయం వస్తుందని నివేదికలో పేర్కొందని, వీటికి నీళ్లు అమ్ముతామని చెప్పింది. మొత్తం వ్యాపారం చేస్తామని చెప్పింది. అప్పులు చేసిందని సిఎం రేవంత్ ఆరోపించారు.

### తప్పుడు నివేదికలు ఇచ్చి రుణం తీసుకొని..

మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ నల్లాల ద్వారా నీళ్లు ఇస్తున్నామని చెప్పిన ప్రభుత్వం 2014కు ముందు గ్రామాల్లో నీళ్లు తాగలేదన్నట్లు చెబుతోందని సిఎం రేవంత్ ఆరోపించారు. శివుడి తలమీద గంగను భూమి మీదకు తెచ్చి కాళేశ్వరం ద్వారా పంపిణీ చేసి అద్భుతం చేసి జీవితాలను ధన్యం చేసినట్లు, రోల్ మోడల్ రాష్ట్రం అని గొప్పగా చెప్పుకుంటుందని సిఎం ఎద్దేవా చేశారు. సభను మిస్ లీడ్ చేసేలా హరీశ్‌రావు వ్యవహారిస్తున్నారన్నారు. భగీరథ ద్వారా 2019, 20 సంవత్సరంలో గ్రామ పంచాయతీల నుంచి రూ.1,030 కోట్లు, మున్సిపల్ కార్పొరేషన్ల ద్వారా రూ.159 కోట్లు, మున్సిపాలిటీల నుంచి రూ. 369 కోట్లు, పరిశ్రమల నుంచి రూ. 4,145 కోట్లు మొత్తం రూ.5,706 కోట్లు ప్రతి సంవత్సరం ఈ ప్రాజెక్టు ద్వారా ఆదాయం వస్తుందని చెప్పి అప్పులు తీసుకునేటప్పుడు బ్యాంకులను మభ్యపెట్టి తప్పుడు నివేదికలు ఇచ్చి రుణం తీసుకుందని సిఎం ఆరోపించారు.

### ఎక్కువ వడ్డీకి రుణాలు తీసుకొచ్చి...

నిజంగానే ప్రజల నుంచి వసూలు చేసి సాగు, తాగునీటిని వ్యాపారంగా మార్చి ప్రజల సెంటిమెంట్‌ను వాడుకుందా? మొత్తం రూ. 10,905 కోట్లను ప్రజలను ముక్కు పిండి వసూలు చేస్తామని అడ్డగోలుగా అప్పులు తెచ్చింది. ఈ అప్పులకు సంతకాలు చేసిందెవరు? 2015, 16 కాగ్ నివేదికలో ఆఫ్ బడ్జెట్ అప్పులను ఆదాయంగా చూపించి మొత్తం బ్యాంకులను, ప్రభుత్వాన్ని తప్పు పట్టించినట్లు ఉందని సిఎం రేవంత్ ఆరోపించారు.ఈ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఆర్థిక సంస్థలను తప్పుదోవ పట్టించి ఎక్కువ వడ్డీకి రుణాలు తీసుకొచ్చి అప్పుల కుప్పగా మార్చిందని సిఎం అన్నారు. 2018, 19లో బడ్జెట్ తయారీలోనే లోపభూయిష్టంగా ఉందని, విధానాన్ని మార్చుకుంటే రాష్ట్రానికి మేలు జరుగుతుందని అక్షింతలు వేసిందన్నారు. ఇవన్నీ వాస్తవాలు. అబద్ధాలతో సభను, ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం హరీశ్‌రావు చేస్తున్నారని సిఎం ఫైర్ అయ్యారు. ఇలాంటి తప్పుడు సమాచారాన్ని ప్రవేశపెడితే శాసన వ్యవహారాల మంత్రి ఎలాంటి చర్యలు తీసుకోవాలో పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నానని సిఎం అన్నారు.

## మా వాళ్లు తప్పు చేసినట్లు వివరాలిస్తే విచారణ జరుపుతాం: పిఎం మోడీ

(మొదటి పేజీ తరువాయి)

గురించి స్పందిస్తూ ద్వైపాక్షిక సంబంధాల పెంపుదలపై రెండు వైపుల నుంచి బలమైన మద్దతు ఉందని మోడీ అన్నారు. ఇది తమ మధ్య పరిపక్వతతో కూడిన స్థిరమైన భాగస్వామ్యాన్ని సూచిస్తుందని ఆయన తెలిపారు. రెండు దేశాల భాగస్వామ్యానికి భద్రత, ఉగ్రవాద వ్యతిరేకతపై సహకారం ప్రధాన అంశాలని ఆయన అన్నారు.ఏవో కొన్ని సంఘటననలను రెండు దేశాల మధ్య దౌత్యపరమైన సంబంధాలకు ముడిపెట్టడం తగదని తాను భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. మనం బహుపాక్షిక సమాజంలో జీవిస్తున్నామన్న వాస్తవాన్ని మనం అంగీకరించక తప్పదని ఆయన అన్నారు. ఈ ప్రపంచం పరస్పర సంబంధాలు ఏర్పర్చుకోవడమేగాక ఒకరిపై ఒకరు ఆధారపడి ఉందని, ఈవాస్తవాలను పరిగణనలోకి తీసుకుంటే అన్ని అంశాలలో కచ్చితమైన ఒప్పందాలు కుదుర్చుకోవడం అసాధ్యమని ఆయన అన్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై అమెరికా వైఖరికి భిన్నంగా భారత్ వైఖరి ఉండడం, ఇండోపసిఫిక్ ప్రాంతంలో చైనా దూకుడుపై అమెరికా వ్యవహార శైలిని దృష్టిలో ఉంచుకుని ప్రధాని మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. 2024 జనవరి 26న జరిగే భారత గణతంత్ర దినోత్సవాలకు హాజరుకావడం లేదని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ గతవారం తెలియచేశారు. అదే సమయంలో జరగాల్సిన ఖ్వాడ్ సదస్సు వాయిదా పడింది.ఖలిస్తానీ నాయకుడు పన్నున్ హత్యకు జరిగిన కుట్ర కుసును అమెరికా దర్యాప్తు చేస్తున్న సమయంలోనే ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ కుట్రలో భారతీయ అధికారి ఒకరికి ప్రమేయం ఉన్నట్లు అమెరికా దర్యాప్తు సంస్థలు ఇచ్చిన సమాచారాన్ని భారత ప్రభుత్వం దర్యాప్తు చేస్తోంది. అమెరికా, కెనడా ద్విపౌరసత్వాన్ని కలిగిన పన్నున్ హత్యకు జరిగిన కుట్రపై గత ఏడాది నవంబర్‌లో అమెరికా ఫెడరల్ ప్రాసిక్యూటర్లు అభిశంసన దాఖలు చేశారు.

## విదేశీ కరెన్సీ పేరుతో ఛీటింగ్

**తెలంగాణ వీణ/సిటిబ్యూరో:** విదేశీ కరెన్సీ మార్పిడి పేరుతో అమాయకులను మోసం చేస్తున్న ఏడుగురు సభ్యులు ఉన్న ముఠాను నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.7,47,000 నగదు, బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం, ఢిల్లీకి చెందిన ఎండి ఇమ్రాన్ షేక్, వాహిద్ షేక్, బీహార్ రాష్ట్రానికి చెందిన హసిం అలాం, కుల్‌సుమ్, మహ్మద్ అలీ షేక్, నిషా, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన షేక్ నిసార్ అహ్మద్ కలిసి మోసం చేస్తున్నారు. నిందితులు చిన్న వ్యాపారులను టార్గెట్‌గా చేసుకుని దోచుకుంటున్నారు. ధిర్హాం కరెన్సీని ఇండియన్ కరెన్సీలోకి తక్కువ కమీషన్ తీసుకుని మార్చుతామని పలువురు అమాయకులకు వల వేస్తున్నారు.తక్కువ కమీషన్‌కు వారి వద్ద ఇండియన్ కరెన్సీని తీసుకుని వారికి ధిర్హాం కరెన్సీని ఇస్తున్నారు. దిర్హాం కరెన్సీ కట్టపైన ఒరిజినల్ నోట్లను పెట్టి, లోపల న్యూస్‌పేపర్స్ కట్టింగ్‌లను పెడుతున్నారు. పబ్లిక్ ప్లేస్‌లో వాటిని తీసి చూడవద్దని నిందితులు చెప్పడంతో బాధితులు వారి చెప్పినట్లు చేస్తున్నారు.బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. ఇన్స్‌స్పెక్టర్ భాస్కర్ రెడ్డి, ఎస్సైలు అశోక్ రెడ్డి, గగన్‌దీప్, నవీన్ తదితరులు పట్టుకున్నారు.





తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# ఆంధ్రప్రదేశ్

## విదేశాల్లో చదవాలన్న పేద విద్యార్థుల కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం : ఏపీ సీఎం జగన్



**తెలంగాణ వీణ/అమరావతి:** ఆర్థిక ఇబ్బందులతో ఉన్నత చదువులకు దూరం కావద్దన్న సంకల్పంతో ఏపీ ప్రభుత్వం విదేశీ విద్యా దీవెన పథకాన్ని ప్రారంభించిందని ఏపీ సీఎం వైఎస్ జగన్ పేర్కొన్నారు. జగనన్న విదేశీ విద్యాదీవెన, సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహక నిధులను బుధవారం ఆయన విడుదల చేశారు. అర్హులైన 390 మంది విద్యార్థులకు రూ. 41.59 కోట్లను బటన్ నొక్కి విద్యార్థుల అకౌంట్లలో జమచేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ విదేశాల్లో చదవాలనుకునే పేద విద్యార్థుల కల నెరవేర్చడమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. గత ప్రభుత్వాల హయాంలో అరకొర నిధులు విడుదల చేయడం వల్ల విద్యార్థులకు ఆ నిధులు సరిపోక చదువులను మధ్యలోనే ఆపివేశారని అన్నారు. రాష్ట్ర విద్యార్థులు ఉన్నత చదువులు చదివేందుకు అవకాశం ఇవ్వడం వల్ల రాబోయే సమాజానికి ఉపయోగపడే విద్యావంతులుగా ఎదుగుతారని అన్నారు. విదేశీ విద్యాదీవెన కింద రాష్ట్రానికి చెందిన పలువురు విద్యార్థులు విదేశాల్లో టాప్ యూనివర్సిటీలో చదువుతున్నారని, వారందరికీ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు సంబంధించిన వారికి రూ.కోటీ 25 లక్షల వరకు, మిగిలిన వారికి రూ.కోటి వరకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు.

# సైకో జగన్ పాలనలో తొలిసారి దండయాత్రలు చూశా..

**- టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు**



**తెలంగాణ వీణ/విజయనగరం:** దేశంలో ఎక్కడా పాదయాత్రపై దండయాత్ర చేసిన సందర్భాలు లేవని.. తొలిసారి సైకో జగన్ పాలనలో దండయాత్రలు చూశానంటూ టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్ర బాబు నాయుడు అన్నారు. జయనగరం జిల్లా నెల్లిమర్ల నియోజకవర్గం పోలిపల్లి వద్ద జరిగిన 'యువగళం-నవశకం'.. సభలో ఆయన మాట్లాడారు. అవి ఆయన మాటల్లోనే..“దేశంలో ఎక్కడా పాదయాత్రపై దండయాత్ర చేసిన సందర్భాలు లేవు. తొలిసారి సైకో జగన్ పాలనలో దండయాత్రలు చూశా. పోలీసులను అడ్డంపెట్టుకుని ఇబ్బందులు పెట్టారు. వడ్డీతో సహా చెల్లించే బాధ్యత తీసుకుంటాం. యువగళం జనగళంగా మారి ప్రజాగర్జనకు నాంది పలికింది. ఏపీకి వచ్చిన పరిశ్రమలను తరిమికొట్టారు. యువతకు ఉపాధి అవకాశాలు దొరకని పరిస్థితి ఉంది. యువతకు టీడీపీ- జనసేన అండగా ఉంటాయి. యువత భవిష్యత్తుకు భరోసా కల్పించే బాధ్యత తీసుకుంటాం. మాకు రాజకీయ వ్యతిరేకత తప్ప వ్యక్తిగత వ్యతిరేకత ఉండదు. వైసీపీ నేతల కబ్జాలో ఉత్తరాంధ్ర పూర్తిగా నలిగిపోతోంది. వైసీపీ పాలనలో కంపెనీలన్నీ పారిపోయే పరిస్థితి. ఉత్తరాంధ్రలో అభివృద్ధి ఆగింది.. కబ్జాలు పెరిగాయి. వైసీపీ నేతలు మెడపై కత్తిపెట్టి ఆస్తులు రాయించుకుంటున్నారు”.“గతంలో విశాఖ ఆర్థిక రాజధానిగా ఉండేది. ప్రస్తుతం విశాఖ గంజాయికి రాజధానిగా మారింది. రాష్ట్రంలో విధ్వంస పాలనకు జగన్ నాంది పలికారు. ఒక్క ఛాన్స్ ఇస్తే రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కు వెళ్లింది. వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్‌గా మారాలి. అమరావతిని సర్వనాశనం చేసి మూడు ముక్కలాట ఆడారు. రుషికొండను బోడిగుండుగా మార్చారు. సీఎం విల్లా కోసం రూ.500 కోట్లు ఖర్చు పెట్టారు. త్వరలో ఉమ్మడి మేనిఫెస్టో తయారు చేస్తాం. అమరావతి, తిరుపతిలో సభలు నిర్వహిస్తాం. అమరావతి లేదా తిరుపతి సభలో మేనిఫెస్టో ప్రకటిస్తాం. ఇప్పటికే మహాశక్తి కార్యక్రమానికి శ్రీకారం చేపట్టాం. 20 లక్షల మందికి ఉపాధి కల్పన బాధ్యత తీసుకుంటాం. నిరుద్యోగులకు నెలకు రూ.3 వేల భృతి అందిస్తాం. అన్నదాత కార్యక్రమం ద్వారా రైతులకు ఆర్థిక సాయం. బీసీల కోసం రక్షణ చట్టం తీసుకువస్తాం. అగ్రవర్ణాల పేదలను ఆర్థికంగా ఆదుకుంటాం. కురుక్షేత్ర యుద్ధంలో వైసీపీ ఓటమి ఖాయం”.. అంటూ చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

### విశాఖని కేపిటల్ చేస్తానని చెప్పి

# క్రైం కేపిటల్ చేశాడు..

**- జగన్‌పై లోకేష్ ఉక్కుపాదం**



**తెలంగాణ వీణ/విజయనగరం:** విజయనగరంలో నిర్వహించిన నవశకం బహిరంగసభలో ఏపీ సీఎం జగన్‌మోహన్ రెడ్డిపై తెలుగు దేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. విశాఖపట్టణాన్ని ఏపీ రాజధాని చేస్తానని చెప్పి క్రైమ్ కేపిటల్ చేశాడని, దాన్నొక కబ్జాల రాజధానిగా మార్చాడని ధ్వజమెత్తారు. దసపల్లా భూములు, ఏఎన్‌బీసీ భూములు, హయగ్రీవ భూములు, ఎక్స్ సర్వీస్‌మెన్ భూములు, స్వతంత్ర సమరయోధుల భూములు, శివారు ప్రాంతాల్లో చెరువులను కబ్జా చేశారని ఆరోపించారు. విశాఖకు రావాల్సిన లూలూ మాల్‌ని ఇక్కడి నుంచి తరిమేశారని.. ఆ భూముల్ని సైతం లాగేసుకున్నారని అన్నారు. టీడీఆర్ బాండ్స్ కుంభకోనంలో వేల కోట్ల రూపాయలను వైసీపీ నాయకులు కొట్టేశారని మండిపడ్డారు. బొబ్బిలి గ్రోత్ సెంటర్‌ను జగన్ చంపేశాడన్నారు. విశాఖపట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా ఉన్న రుషికొండకు గుండు కొట్టి.. రూ.500 కోట్లతో జగన్ తన ప్యాలస్ కట్టుకున్నాడని నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్‌తో పాటు ఏ2 విజయసాయి రెడ్డి విశాఖను నాశనం చేశాడన్నారు. 8 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని జగన్ గాలికొదిలేశాడని ఫైర్ అయ్యారు. (ఐటీ మంత్రి గుడివాడ అమర్నాథ్‌ని ఉద్దేశిస్తూ) కోడిగుడ్డు మంత్రి దెబ్బకి ఐటీ కంపెనీలన్నీ పక్క రాష్ట్రానికి పారిపోయాయని అన్నారు. ఇప్పుడు వైవి సుబ్బారెడ్డి కొడుకు విక్రాంత్ రెడ్డి విశాఖ మన్యంలో లేటరైట్, బాక్సైట్‌ను దోచుకుంటున్నాడని ఆరోపించారు. జీవీఎంసీ అవినీతికి అడ్డాగా మారిందని.. చెత్త ట్యాక్స్ తప్ప ఒక్క రోడ్డు వెయ్యరు, ఒక్క డ్రైనేజ్ కట్టరని దుయ్యబట్టారు. రాయితీలు ఇవ్వకపోవడం వల్ల విజయనగరంలో ఉన్న 31 పైగా ఫెర్రో అల్లాయిస్ పరిశ్రమలు మూతపడ్డాయన్నారు. మూడు నెలల్లో వైసీపీకి అంతిమయాత్ర డేట్ ఫిక్స్ అయ్యిందని.. టీడీపీ కార్యకర్తల జోలికొస్తే ఎవ్వరినీ వదిలిపెట్టమని హెచ్చరించారు. చట్టాన్ని ఉల్లఘించిన వారి పేర్లన్నీ రెడ్ బుక్‌లో ఉన్నాయని.. వారికి శిక్ష తప్పదని తేల్చి చెప్పారు. రాయలసీమ జిల్లాల ప్రజలు పడుతున్న కష్టాలు చూసిన తరువాత తాను మిషన్ రాయలసీమ ప్రకటించానని నారా లోకేష్ తెలిపారు. పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని, హార్టీ కల్చర్ హబ్‌గా తయారు చేస్తామని, స్పోర్ట్స్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా మారుస్తామని మాటిచ్చారు. ప్రకాశం జిల్లాని ఫార్మా హబ్‌గా మారుస్తామన్నారు. నెల్లూరులో ఆక్వా రైతుల కష్టాలు చూశానన్న ఆయన.. ఆక్వా, నాన్ ఆక్వా జోన్‌తో సంబంధం లేకుండా రూ.1.50కే యూనిట్ విద్యుత్ అందిస్తామని మాటిచ్చారు. ప్రజా రాజధాని అమరావతిని పూర్తి చేస్తామని.. మిర్చి, పత్తి రైతులను తప్పకుండా ఆదుకుంటామని పేర్కొన్నారు. ఉభయగోదావరి జిల్లాల్లో ఆక్వా, కొబ్బరి, వరి, పామ్ ఆయిల్ రైతులకు గతంలో ఇచ్చిన సబ్సిడీలు మళ్లీ ఇస్తామన్నారు. మేజర్ రోడ్లతో పాటు సీసీ రోడ్లు వేస్తామని నారా లోకేష్ చెప్పుకొచ్చారు.

# వచ్చేది టీడీపీ- జనసేన ప్రభుత్వమే..

**- జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్**

**తెలంగాణ వీణ/విజయనగరం:** ఆంధ్రప్రదేశ్‌లో వచ్చేది టీడీపీ- జనసేన ప్రభుత్వమే అని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. విజయనగరం జిల్లా నెల్లిమర్ల నియోజకవర్గం పోలిపల్లి వద్ద జరిగిన 'యువగళం-నవశకం'.. సభలో ఆయన మాట్లాడారు. అవి ఆయన మాటల్లోనే.. “చంద్రబాబును అన్యాయంగా జైలులో పెడితే బాధ కలిగింది. కష్టాల్లో ఉన్నప్పుడు సాయంగా ఉండాలని అనుకున్నా. ఏదో ఆశించి టీడీపీకి మద్దతివ్వలేదు. వచ్చేది టీడీపీ- జనసేన ప్రభుత్వమే. లోకేశ్‌ది మాటల పాదయాత్ర కాదు.. చేతలు చూపే పాదయాత్ర. ప్రజల సమస్యలు వింటూ లోకేశ్ పాదయాత్ర చేశారు. జగన్‌రెడ్డి పాలనలో ఏపీ సర్వనాశనమైంది. నాకు పాదయాత్ర చేసే అవకాశం లేనందుకు బాధగా ఉంది. లోకేశ్ చేసింది జగన్‌లాంటి పాదయాత్ర కాదు. దశాబ్ద కాలం పాటు పార్టీని నడపాలంటే ఎంతో ధైర్యం ఉండాలి. మార్చాల్సింది ఎమ్మెల్యేలను కాదు.. ముఖ్యమంత్రిని.“ఈ ముఖ్యమంత్రికి ప్రజాస్వామ్యం విలువ తెలియదు. ఇంట్లో ఉన్న తల్లికి, చెల్లిని విలువ ఇవ్వనివాడు మనకు ఎందుకు?. వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే దూషిస్తారా?. మా కార్యకర్తలపై దాడులు చేయిస్తారా?. ఒంటరి మహిళలు అన్యాయాలకు గురవుతున్నారు. వారాహి యాత్రలో నాపై దాడులు చేశారు. ఏపీ భవిష్యత్ నిర్మాణానికి పొత్తు ఉండాలి. ఏపీ భవిష్యత్తు నిలదొక్కుకునే వరకు పొత్తు ఉండాలి. టీడీపీ- జనసేన ఉమ్మడి మేనిఫెస్టో రూపొందిస్తాం. టీడీపీతో సంయుక్తంగా కార్యక్రమాలు రూపొందిస్తాం. భవిష్యత్తు సభలో కార్యాచరణను విడుదల చేస్తాం.



టీడీపీ- జనసేన మైత్రికి బీజేపీ ఆశీస్సులు ఉంటాయని ఆశిస్తున్నా”.. అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

### తమ్ముడు పవన్ కళ్యాణ్,

# ఇక తెగిద్దాం: బాలకృష్ణ పిలుపు



**తెలంగాణ వీణ/విజయనగరం:** విజయనగరంలో నిర్వహించిన నవశకం బహిరంగసభలో భాగంగా.. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జనసేనాధిపతి పవన్ కళ్యాణ్‌కు ఓ పిలుపు ఇచ్చారు. “తమ్ముడు పవన్ కళ్యాణ్.. ఇక తెగిద్దాం” అంటూ రాబోయే ఎన్నికల్లో వైసీపీకి వ్యతిరేకంగా కలిసికట్టుగా పోటీ చేద్దామని కోరారు. తనకు, పవన్ కళ్యాణ్‌కు కొన్ని సారూప్యతలు ఉన్నాయని.. తామిద్దరం ముక్కుసూటి మనుషులమేనని అన్నారు. ఏదేమైనా కుండబద్దలయ్యేటట్టు మాట్లాడే స్వభావం తామిద్దరిది అని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ తన జీవితాన్ని సినిమాలకే కాకుండా ప్రజాసమస్యలపై పోరాటానికి అధికంగా కేటాయిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలోని అనేక సమస్యలపై పవన్ తిరుగులేని పోరాటం చేశారన్నారు. ఇకపై తాము ఎంతకైనా తెగిస్తామని తేల్చి చెప్పారు. బాలకృష్ణ ఇంకా మాట్లాడుతూ.. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర అన్ని వర్గాల ప్రజల మధ్య విజయవంతంగా కొనసాగిందని కొనియాడారు. ఇది యువగళం పాదయాత్ర ముగింపు సభ కాదని, వైసీపీ అంతిమ యాత్రకు ఆరంభ సభ అని కుండబద్దలయ్యేలా చెప్పారు. వైసీపీ పాలనలో రాష్ట్ర యువత తమకు జరిగిన అన్యాయం, ఇబ్బందులను గుర్తుపెట్టుకోవాలని సూచించారు. 1982లో ఎన్టీఆర్ ఇచ్చిన పిలుపునకు కులాలు, మతాలు, వర్గాలకు అతీతంగా విశేష స్పందన వచ్చిందని.. అదే విధంగా నేడు యువగళం పాదయాత్రకు గొప్ప స్పందన లభించిందని అన్నారు. వాళ్లందరికీ ధన్య వాదాలని తెలిపారు. అరాచకపాలనలో ధరలు, పన్నులు, రేట్లు ఆకాశాన్నంటాయని.. సామాన్యుడి జీవనం ప్రశ్నార్థకమైందని మండిపడ్డారు. జగన్ ల్యాండ్, శాండ్, మైన్ స్కాముల తో దోచుకుంటున్నాడని.. ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నాడు. ఏపీకి రాజధాని కోసం భూములిచ్చిన రైతులను వేధించాడని.. అక్రమ కేసులతో బెదిరిస్తున్నాడని.. పోలీసులు, ఉద్యోగులు, కార్మికులను ఇబ్బ ందులకు గురి చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం కుర్చీలో జగన్ కనకపు సింహాసనంపై శునకం మాదిరి ప్రవర్తిస్తున్నాడని తూర్పారపట్టారు. తాను తెలంగాణకు ముఖ్యమంత్రి అవుతానని జగన్ చెప్తే.. అక్కడి ప్రజలు రాష్ట్ర సరిహద్దు వద్దే అడ్డుకుంటారని బాలకృష్ణ హెచ్చరించారు. సమయం లేదు మిత్రమా.. వచ్చే ఎన్నికల్లో విజయమా? వీరస్వర్గమా? అనేది రాష్ట్ర ప్రజలు తేల్చుకోవాలని పిలుపునిచ్చారు.

## ఏపీ కార్పొరేషన్ చైర్‌పర్సన్ల పదవీకాలం పొడిగింపు




**తెలంగాణ వీణ/హైదరాబాద్:** ఆంధ్రప్రదేశ్‌లో కార్పొరేషన్ల చైర్‌పర్సన్ల పదవీకాలాన్ని పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి (పొలిటికల్) ముత్యాలరాజు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే కొంత మంది కార్పొరేషన్ల చైర్మన్ల పదవీకాలాలు ముగిశాయి. ఈ నేపథ్యంలో తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు వారి పదవీకాలాన్ని పొడిగిస్తూ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది.



## నాలుగు దేశాల్లో కొత్త వేరియంట్ : డబ్ల్యుహెచ్ఓ



**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ :** కొవిడ్ సబ్ వేరియంట్ జేఎన్.1 ఇప్పటికే అనేక దేశాల్లో వెలుగు చూసినట్టు ప్రపంచ ఆరోగ్యసంస్థ వెల్లడించింది. అమెరికా, చైనా, సింగపూర్‌తోపాటు భారత్ లోనూ ఈ కేసులు నమోదైనట్టు తెలియజేసింది. 'వేరియంట్ ఆఫ్ ఇంట్రెస్ట్' గా పేర్కొన్న డబ్లుహెచ్‌వో , ఇది ప్రజల ఆరోగ్యంపై పెద్దగా ప్రభావం చూపదని, పేర్కొంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న వ్యాక్సిన్లు జేఎన్.1 తోపాటు ఇతర వేరియంట్ల నుంచి రక్షణ కల్పిస్తాయని తెలిపింది. ఇదిలా ఉండగా గత వారం రోజుల్లో సింగపూర్‌లో 56 వేల కొవిడ్ కేసులు నమోదు కావడం గమనార్హం. కేంద్ర ఆరోగ్యశాఖ బుధవారం వెల్లడించిన వివరాల ప్రకారం ఒక్క రోజే 614 కేసులు , మూడు మరణాలు నమోదయ్యాయి. మే 21 తరువాత ఈ స్థాయిలో మొదటిసారి కేసులు నమోదు కావడం గమనార్హం. దీంతో దేశంలో కొవిడ్ క్రియాశీల కేసుల సంఖ్య 2311కు చేరింది. దీంతో అన్ని రాష్ట్రాల అధికారులతో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. వ్యాప్తిపై ప్రస్తుతం ఆందోళన అక్కర లేకపోయినా, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ క్రమంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో సన్నద్ధతపై మాక్ డ్రిల్ నిర్వహించాలని సూచించారు.

## తమిళనాడు మంత్రి కె పొన్ముడిని తొలగించాలని గవర్నర్ డిమాండ్



**తెలంగాణ వీణ/చెన్నై :** తమిళనాడు ప్రభుత్వం, గవర్నర్ మధ్య మరో వివాదం రాజుకుంది. కే పొన్ముడిని మంత్రివర్గం నుంచి తొలగించాలని ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రభుత్వాన్ని గవర్నర్ ఆర్ఎన్. రవి తాజాగా డిమాండ్ చేశారు. అక్రమ ఆస్తుల కేసులో ఉన్నత విద్యాశాఖ మంత్రి పొన్ముడిని నిర్దోషిగా దిగువ కోర్టు ఇచ్చిన తీర్పును మద్రాస్ హైకోర్టు పక్కన పెట్టింది. ఆయనతోపాటు భార్యను గురువారం కోర్టులో హాజరు కావాలని ఆదేశించింది. పొన్ముడి అపీల్‌ను సుప్రీం కోర్టు తిరస్కరించింది.ఇదిలా ఉండగా, పొన్ముడి వ్యవహారంలో గవర్నర్ ఆర్ఎన్ రవి మరోసారి జోక్యం చేసుకున్నారు. ఆయనను మంత్రివర్గం నుంచి తప్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తాజాగా డిమాండ్ చేశారు. మరోవైపు బిల్లులను పెండింగ్‌లో ఉంచడంపై గవర్నర్ రవికి వ్యతిరేకంగా తమిళనాడు ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. గతనెలలో సుప్రీం కోర్టు ఈ అంశంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. గవర్నర్, సిఎం కలిసి కూర్చొని పెండింగ్ బిల్లుల విషయంపై చర్చించి పరిష్కరించుకోవాలని తాజాగా సూచించింది.

## మణిపూర్ ఘర్షణల్లో మరణించిన 87 మంది మృతదేహాలకు అంత్యక్రియలు

**తెలంగాణ వీణ/మణిపూర్:** జాతుల మధ్య జరిగిన ఘర్షణల్లో మరణించిన 87 మంది మృతదేహాలకు సామూహిక అంత్యక్రియలు జరిగాయి. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో 144 సెక్షన్ విధించారు. మైతీ, కుకీల మధ్య గత మే నుంచి జరిగిన ఘర్షణల్లో సుమారు 200 మంది మృతి చెందారు. ఈ రెండు వర్గాల ఘర్షణకు చురచంద్‌పూర్, బిష్ణుపూర్ జిల్లాల సరిహద్దు కేంద్ర బిందువైంది. అప్పటినుంచి సుమారు ఎనిమిది నెలలుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లోని మార్చురీల్లో మృతదేహాలు మూల్గుతున్నాయి. చివరకు సుప్రీం కోర్టు జోక్యం చేసుకుని మృతదేహాలకు గౌరవంగా అంత్యక్రియలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఆస్పత్రుల్లోని మార్చురీల్లో మృతదేహాలను ఇటీవల హెలికాప్టర్ల ద్వారా తరలించారు. భారీ భద్రత మధ్య సామూహిక ఖననం చేశారు.



# దేశంలో సరికొత్త నేరంశిక్ష చట్టాలు

**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ :** దేశంలో నేరం న్యాయం శిక్షలకు సంబంధించిన అత్యంత ప్రధాన అంశాల మూడు న్యాయసంహిత బిల్లులకు బుధవారం లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఐపిసి, సిఆర్‌పిసి, ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో ఈ బిల్లులను ప్రవేశపెట్టారు. తరతరాల నాటి బ్రిటిష్ రాజరికం దశ నుంచి అమలులో ఉన్న భారతీయ శిక్షాస్మృతి (ఐపిసి), నేరశిక్షా స్మృతి (సిపిఆర్‌సి), సాక్షాధారాల చట్టం (ఎవిడెన్స్ యాక్ట్)లకు బదులుగా ఇప్పుడీ బిల్లులను సభ ముందుంచారు. దీనిపై చర్చ తరువాత జరిగిన మూజువాణి ఓటింగ్‌లో ఆమోదం పొందినట్లు ప్రకటించారు. ఈ ఏడాది ఆగస్టులోనే ముందుగా ఈ బిల్లులను కేంద్ర న్యాయమంత్రిత్వశాఖ సభ ముందుకు తీసుకువచ్చింది. అప్పుడు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడంతో ఇప్పుడు వీటిని మరింత సమగ్రరీతిలో తీర్చిదిద్ది సభలో శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టారు. ఓ వైపు ప్రతిపక్ష సభ్యులు పలువురిపై సస్పెన్షన్ల వేటుతో చర్చ ఆ తరువాత ఆమోద ప్రక్రియ దీనికి అనుగుణంగానే సాఫీగా సాగింది. దేశంలోని నేర తదనంతర న్యాయ చట్ట వ్యవస్థకు కాలానుగుణ రీతిలో , సమగ్ర మార్పులు అవసరం అని ప్రభుత్వం భావించిందని చర్చకు సమాధానం ఇస్తూ హోం మంత్రి అమిత్ షా తెలిపారు. శిక్షల విధింపు క్రమంలో కేవలం మూల్యం చెల్లించుకోవల్సిందే అనే పద్ధతి కాకుండా తగు విధంగా మానవీయ కేంద్రీకృత దృక్పథం ద్వారా న్యాయవితరణ జరగమే ప్రభుత్వ ఉద్దేశమని అమిత్ షా తెలిపారు. ఇప్పుడు ప్రవేశపెట్టిన న్యాయసంహిత శ్రేణి బిల్లుల్లో భారతీయ న్యాయ సంహిత(బిఎన్ఎస్), భారతీయ నాగరిక సురక్ష (రెండు) సంహిత ( బిఎన్,ఎన్ఎస్), భారతీయ సాక్ష (రెండు) (బిఎస్) బిల్లులు ఉన్నాయి. ఇప్పుడు ప్రవేశపెట్టిన, తద్వారా రూపొందే చట్టాల ప్రకారం ఉగ్రవాదంపై నిర్దిష్ట నిర్వచనం ఖరారు అయింది. ఇప్పుడు చేసిన ప్రతిపాదనలతో దేశంలో ఇక నేరానికి శిక్షలపై కంటే నేరాలలో సంబంధిత పక్షాలకు తగు న్యాయంపైనే దృష్టి సారించడం జరుగుతుందని , అన్ని విషయాలను సమగ్ర రీతిలో పరిశీలించి , నిపుణులు, న్యాం చట్టం విశ్లేషకులను సంప్రదించి వీటిని తీసుకువచ్చినట్లు అమిత్ షా తెలిపారు. దేశద్రోహ నేరాల అభియోగాల విషయంలో వెనువెంటనే దీనిని నేరంగా పరిగణించకుండా , సంబంధిత చట్టంలో కొత్త సెక్షన్‌ను ప్రవేశపెట్టారు. ప్రభుత్వంపై దాడి యత్నం అనే ఈ సెక్షన్‌ను



పొందుపర్చారు.తదనుగుణంగా శిక్షలు పడుతాయి. ఇప్పుడు ఉనన ఐపిసి, సిఆర్‌పిసి, సాక్షాధారాల చట్టం ఇవన్నీ కూడా వలసవాద ఆధిపత్య ధోరణి కొనసాగింపుగా ఉన్నాయని అమిత్ షా చెప్పారు.బ్రిటిష్ పాలనా ఆలోచనా విధానం నుంచి భారతీయ యోచనల క్రమంలోకి , భారతీయ ప్రాతిపదికల పద్ధతిలోకి దారిమళ్లించేందుకు ఉద్ధేశించినవే అని తెలిపారు. ఇప్పుడు తీసుకువచ్చిన భారతీయ న్యాయసంహిత 1860 నాటి ఇపిసికి బదులుగా తెచ్చారు. కాగా భారతీయ నాగరిక్ సురక్ష సంహిత 1973 నాటి సిఆర్‌పిసి ప్రత్యామ్నాయం అవుతుంది. 1872 నాటి ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో ఇకపై భారతీయ సాక్షా బిల్లు ద్వారా కొత్త చట్టం వస్తుంది. బ్రిటిష్ వారి పాలనలో జరిగిన ఉద్యమాలలో భాగంగా జరిగిన ఉద్యమకారుల చర్యలను నేరాల పరిధిలోకి తీసుకువచ్చేందుకు అప్పుడు కటుతరమైన చట్టాలను తీసుకువచ్చారని అమిత్ షా తెలిపారు. ఇప్పుడు మారిన వాతావరణానికి అనుగుణంగా చట్టాలను పునః సమీక్షించి ఈ కొత్త చట్టాలకు రూపకల్పన చేసినట్లు అమిత్ షా చెప్పారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఈ నెల 22తో ముగుస్తాయి. బుధవారం దిగువ సభలో బిల్లులకు ఆమోదం దక్కడంతో ఎగువసభలో గురువారం వీటిని ఆమోదింపచేసుకుని, రాష్ట్రపతి సంతకంతో వెంటనే చట్టరూపంలోకి తీసుకురావాలని కేంద్రం భావిస్తోంది.

### మూకదాడి ఘటనల దారుణాలకు ఉరిశిక్ష

ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు క్రిమినల్ బిల్లుల మేరకు ఇకపై మూకదాడుల పరిధిలో శిక్షను మరణశిక్షగా ఖరారు చేశారు. ఈ విషయాన్ని, బిల్లులు తద్వారా రూపొందే చట్టాలలోని ప్రధానాంశాలను కేంద్ర హోం మంత్రి అమిత్ షా సభకు తెలిపారు. రాజద్రోహ చట్టం ఎత్తివేత జరుగుతుంది. అప్పుడు బ్రిటిషర్లు దీనిని అడ్డుపెట్టుకుని తమ సయ్యాటకు దిగినందున దీనిని ఎత్తివేసి, దీని బదులుగా సంబంధిత చర్యలను నేరాలుగా కాకుండా ఇతరత్రా పరిగణనలోకి తీసుకుని శిక్షించడం జరుగుతుందని అమిత్ షా వివరించారు. బ్రిటిషర్ల కాలంలోని రాజద్రోహ చట్టం సాకుగా తీసుకుని అప్పట్లో మహాత్మాగాంధీ , పటేల్, తిలక్ మహారాజ్ వంటివారిని ఏళ్ల తరబడి నిర్బంధంలోకి నెట్టారని అమిత్ షా చెప్పారు. మోడీ ప్రభుత్వం ఈ చట్టాన్ని పూర్తిగా నిర్మూలించే నిర్ణయానికి దిగిందన్నారు.

### పోలీసు జవాబుదారీతనం పెంపు

ఇప్పుడు తీసుకువచ్చిన మూడు క్రిమినల్ బిల్లులతో దేశంలో ఇకపై నేరాల విషయంలో పోలీసు వ్యవస్థ జవాబుదారితనం పెంపొందించే వాతావరణం ఏర్పడుతుందని అమిత్ షా తెలిపారు. ఇకపై తప్పనిసరిగా ప్రతి ఠాణాలో అరెస్టు అయిన వారి వివరాలను పోలీసులు పొందుపర్చాల్సి ఉంటుంది. ఈ రికార్డులను నిర్వహించే బాధ్యతను సంబంధిత పోలీసు అధికారి విధిగా తీసుకోవాలి. బాధ్యతలు నిర్వర్తించాలి. అరెస్టు వివరాలు, రికార్డుల భద్రత ఎట్టిపరిస్థితుల్లోనూ పోలీసులపైనే ఉంటుంది. లేకపోతే ఈ వర్గాలు తగు శిక్షలకు గురవుతాయి. అక్రమరవాణాల చట్టాలను లింగ వ్యత్యాస్యాలు లేకుండా తటస్థం చేశారు.18 ఏండ్లు లోబడ్డ బాలిక అత్యాచారానికి గురైతే ఇది వెంటనే పోస్కో సమాన నిబంధనల పరిధిలోకి కొత్త చట్టాల పరిధిలో వచ్చి చేరుతుంది. ఉగ్రవాదంపై నిర్థిష్ట నిర్వచనం ఖరారు కీలక విషయం అని, ఇంతకు ముందెప్పుడూ ఇది జరగలేదని అమిత్ షా తెలిపారు. హిట్ అండ్ రన్ కేసులపైమాట్లాడుతూ నిర్లక్షపు డ్రైవింగ్‌తో జరిగే మరణాల కేసుల పునర్వ్యచనం జరిగింది. ఎవరైనా వ్యక్తి ఆక్సిడెంట్‌కు పాల్పడి, తరువాత బాధితులను ఆసుపత్రికి తీసుకువెళ్లితే అక్కడ మరణం జరిగితే వాటిలో శిక్ష తీవ్రత తగ్గుతుంది.

# వారణాసిలో మోడీని ఢీకొట్టేది ఎవరు?

**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ :** ప్రధాని నరేంద్ర మోడీ ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తర్ ప్రదేశ్‌లోని వారణాసి లోక్‌సభ నియోజకవర్గం నుంచి ప్రతిపక్ష ఇండియా కూటమి తరఫున రాజకీయ సూపర్‌స్టార్ల పేర్లు పరిశీలనలో ఉన్నట్లు ఆ కూటమికి చెందిన వర్గాలు తెలిపాయి. సీట్ల పంపకంపై చర్చించేందుకు మంగళవారం న్యూఢిల్లీలో సమావేశమైన ఇండియా కూటమి నేతల మధ్య ఈ విషయం పరిశీలనకు వచ్చినట్లు తెలుస్తోంది. నరేంద్ర మోడీపై పోటీకి బీహార్ ముఖ్యమంత్రి, జెడి(యు) అధినేత నితీశ్ కుమార్‌ను కాని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రాను కాని బరిలోకి దింపాలని కూటమి నేతలు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. 1991 నుంచి(2004 మినహాయించి) వారణాసి నియోజకవర్గం బిజెపికి కంచుకోటగా ఉంటోంది. 2014, 2019 ఎన్నికల్లో రెండుసార్లు ఈ స్థానం నుంచి బిజెపి అభ్యర్థిగా నరేంద్ర మోడీ ఎన్నికయ్యారు.బిజెపికి ఒకనాటి మిత్రుడైన నితీశ్ కుమార్ ఇప్పుడు ఆ పార్టీకి బద్ధ శత్రువుగా మారిపోయారు. ఇండియా కూటమి వ్యవస్థాపకులలో ఒకరైన



నితీశ్ కుమార్ ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ప్రధాన మంత్రి పదవికి ప్రధాని పదవికి రేసులో ముందు వరుసలో ఉండే అవకాశం ఉంది.ఇప్పటి వరకు ఏ ఎన్నికల్లోనూ పోటీ చేయని ప్రియాంక గాంధీ వాద్రా 2019 ఎన్నికల్లో వారణాసి నుంచి పోటీ చేస్తారని ఊహాగానాలు వెలువడ్డాయి. కాని కాంగ్రెస్ తరఫున అజయ్ రాయ్ నిలబడి మోడీపై ఐదు లక్షల ఓట్ల తేడాతో ఓడిపోయి మూడవ స్థానంలో నిలిచారు. నాలుగేళ్ల క్రితం కొందరు విలేకరులు ఎన్నికల్లో పోటీ చేస్తారా అని ప్రశ్నించినపుడు ఎందుకు చేయను అని ప్రియాంక జవాబిచ్చారు. 2024 ఎన్నికల్లో ప్రియాంక గాంధీ వాద్రా వారణాసి నుంచి ప్రధాని మోడీపై పోటీ చేయాలని తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మంగళవారం నాటి ఇండియా కూటమి సమావేశంలో ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. ఇండియా కూటమి ప్రధాని అభ్యర్థిగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పేరును కూడా మమతనే ప్రతిపాదించినట్లు వార్తలు వచ్చాయి. వారణాసిలో మూబవ ప్రత్యామ్నుయంగా ఆప్ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పేరు కూడా పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. 22014 ఎన్నికల్లో మోడీపై పోటీ చేసిన కేజ్రీవాల్ రెండు లక్షలకు పైగా ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారు.

# లాలూ, తేజస్వికి ఇడి సమన్లు



**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ :** రైల్వేలకు చెందిన ఉద్యోగాలకు భూమి కేసులో మనీలాండరింగ్ ఆరోపణలను దర్యాప్తు చేస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్, ఆయన తండ్రి, ఆర్‌జెడి అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌కు సమన్లు జారీచేసింది. డిసెంబర్ 2న ఢిల్లీలోని తమ కార్యాలయంలో హాజరుకావాలని తేజస్వి యాదవ్(34)ను ఆదేశించగా డిసెంబర్ 27న హాజరు కావాలని లాలూ ప్రసాద్(75)ను ఇడి ఆదేశించింది. పిఎంఎల్ఎ కింద వారి వాంగ్మూలాలను ఇడి నమోదు చేయనున్నది.ఇదే కేసులో ఈ ఏడాది ఏప్రిల్ 11న తేజస్విని 8 గంటల పాటు ఇడి ప్రశ్నించింది. ఈ కేసులో లాలూ ప్రసాద్‌కు సమన్లు జారీ కావడం ఇదే మొదటిసారి. లాలూ కుటుంబానికి అత్యంత సన్నిహితుడిగా భావిస్తున్న అమిత్ కాత్యాల్‌ను నవంబర్‌లో అరెస్టు చేసిన ఇడి ఆయన వాంగ్మూలాన్ని తీసుకున్న అనంతరం తాజాగా తేజస్వి, లాలూకు సమన్లు జారీచేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. యుపిఎ 1 ప్రభుత్వంలో రైల్వే శాఖ మంత్రిగా లాలూ ప్రసాద్ ఉన్న కాలంలో ఈ కుంభకోణం జరిగినట్లు ఇడి ఆరోపిస్తోంది.

# ట్రంప్‌పై కొలరాడో సుప్రీంకోర్టు అనర్హత వేటు'



**తెలంగాణ వీణ/వాషింగ్టన్:** అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. వచ్చే ఏడాది జరగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ పోటీ చేయడానికి అనర్హుడని పేర్కొంటూ కొలరాడో సుప్రీంకోర్టు మంగళవారం సంచలన తీర్పు వెలువరించింది. 2021లో అమెరికా రాజధానిపై అనూహ్య రీతిలో జరిగిన దాడిలో ఆయన పాత్రను సుప్రీంకోర్టు ప్రస్తావిస్తూ కొలరాడో రాష్ట్రానికి చెందిన రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష ఎన్నికకు సంబంధించిన ప్రాథమిక బ్యాలట్‌లో ఆయన పేరును చేర్చరాదని ఆదేశించింది. అమెరికా రాజ్యాంగంలోని 14వ సవరణ ఆధారంగా 77 ఏళ్ల మాజీ అధ్యక్షుడు ట్రంప్ రెండవ సారి అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హుడని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. అమెరికా రాజ్యాంగంపై ప్రమాణం చేసిన వారు తిరుగుబాటుకు పాల్పడితే భవిష్యత్‌లో అధ్యక్ష పదవిని చేపట్టడానికి అనర్హులవుతారని ఈ 14వ సవరణ నిర్దేశిస్తోంది.కొలరాడో సుప్రీంకోర్టు తీర్పు రాష్ట్రం వెలుపల వర్తించదని తెలుస్తోంది. 2024లో జరగనున్న అధ్యక్ష ఎన్నికలలో రిపబ్లికన్ పార్టీ తరఫున పోటీ చేయడానికి ట్రంప్ సిద్ధపడుతున్నారు. నామినేషన్ ప్రక్రియకు ఆయన సన్నాహాలు చేసుకుంటున్నారు. కాగా..కొలరాడో సుప్రీంకోర్టు తీర్పును అమెరికా సుప్రీంకోర్టులో సవాలు చేయాలని ట్రంప్ కార్యాలయం నిర్ణయించింది. 2021 జనవరి 6న జో బైడెన్ చేతిలో ఓటమిపాలైన ట్రంప్ తిరుగుబాటుకు పాల్పడినట్లు కొలరాడో సుప్రీంకోర్టు నిర్ధారిఇచింది. తనపై విధించిన నిషేధం అధ్యక్ష ఎన్నికకు వర్తించదన్న ట్రంప్ వాదనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది.



# భూ యజమానిపై దౌర్జన్యం....

- జేసీబీతో ప్రవేశించి చెట్లు , పైపులను తొలగింపు...
- కోర్టు విచారణలో ఉండగా...
- దర్జాగా దౌర్జన్యం... పోలీసులకు ఫిర్యాదు...
- బరితెగిస్తోన్న భూ భకాసురులు...







**తెలంగాణ వీణ/జగదేవ్‌పూర్:** ఏళ్ల తరబడి సాగుచేసుకుని జీవనం సాగిస్తున్న ఓ రైతు భూమిలోకి అక్రమంగా చొరబడి జేసీబీతో చెట్లను, పైపులను ధ్వంసం చేసి భయాందోళనకు గురిచేసిన సంఘటన సిద్దిపెట్ జిల్లా. జగదేవ్ పూర్ మండల్ లోచొటుచేసుకుంది. బాధితుడి కథనం మేరకు... నల్ల కిష్టారెడ్డి జగదేవ్ పూర్ మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామంలోని సర్వే నెంబరు 283, 286 లో మొత్తం ఎనిమిదేకరాల భూమిని సాగుచేసుకని జీవనం సాగిస్తున్నాడు. అయితే సర్వే నెంబరు 286లోని ఆరెకరాల స్థలాన్ని 1987లో కొనుగోలి చేసి వ్యవసాయం చేసుకుంటుండగా ఈ నెల 17తేది ఉదయం భూమి మాదంటూ తూప్రాన్ ప్రాంతానికి చెందిన వట్లోరి సిద్దిరాంరెడ్డి , ప్రేమ్ నగర్ కాలనీ మచ్చబొల్లారం ప్రాంతానికి చెందిన నారాయణరెడ్డిలతో పాటు జగదేవ్ పూర్ కు చెందిన దౌవులపుర్ శ్రీనివాస్ రెడ్డి, పెద్దబాయి శ్రీనివాస్ రెడ్డి , మోహన్ రెడ్డి కృపాల్ రెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీను వారి అనుచరులు తమ భూమిలోకి ప్రవేశించి నానా హంగామా చేస్తూ టేకుచెట్లను, పైపులను జేసీబీలో తొలగించి భయాందోళనకు గురిచేశారని బాధితుడు కిష్టారెడ్డి జగదేవ్ పూర్ పోలీసులను ఆశ్రయించారు. దరణీలో ఇక్కడి సర్వే నెంబర్లు మారడంతో భూమి మాదేనంటూ దౌర్జన్యం చేస్తున్నారు. ఇదే విషయమై గజ్వేల్ కోర్టులో 120/2023 విచారణలో ఉండగానే భూమి తమమే నంటూ వచ్చి దౌర్జాన్యానికి పాల్పడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని కిష్టారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. గత నలభై ఏళ్లుగా ఇక్కడే వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తనకు, తన కుటుంభానికి ప్రాణహానీ ఉందని సదరు వ్యక్తులపైన తగిన చర్యలు తీసుకోవాలని , తనకు రక్షన కల్పించాలని కిష్టారెడ్డి కోరుతున్నాడు. ఈవిషయమై జిల్లా కలెక్టర్ కు, ప్రజాదర్బార్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

# పెద్దసార్ పాలనలో పాత్రికేయులు ఆగం..ఆగం

**- అడ్డొస్తే కేసులు..వేధింపులే - లెక్కలేన్ని అరాచకాలు..అన్యాయాలు - అక్రిడేషన్ల పేరిట దందాలు..చిన్న పెద్ద తారతమ్యాలు - కారుపోయి హస్తమొచ్చె..మళ్లీ గట్లనే ఉంటదా? పాలన - ఒక్క జర్నలిస్టు..వంద సమస్యలు - పట్టించుకుంటే ఓకే..లేదంటే కారుకు పట్టిన గతే చేయికి - సీఎం రేవంత్ సార్...జర చూడుండ్రి**

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** ప్రత్యేక తెలంగాణ కోసం గట్టిగా కొట్లాడిన వర్గాల్లో జర్నలిస్టులు కూడా ముందు వరుసలో ఉన్న విషయం తెలిసిందే. ఇందులో ముఖ్యంగా చిన్న,మధ్యశ్రేణి మీడియాలవారే ముందు వరుసలో ఎక్కువగా ఉన్నారన్నది కాదనలేని సత్యం.పెద్ద మీడియాల్లో పనిచేసే జర్నలిస్టులు యాజమాన్యాల వైఖరికి భిన్నంగా పోయే అవకాశం ఉండదు. అందుకే లోపల ప్రత్యేక తెలంగాణ కావాలనే కాంక్ష బలంగా ఉన్నా ముందుపడలేకపో యారు. అయితే తెలంగాణ ఏర్పడిన తర్వాత జర్నలిస్టుల సంక్షే మానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏదో చేస్తుందని ఆశించిన పాత్రికేయ వర్గాలకు మొండిచేయే ఎదురైంది.కొందరు జర్నలిస్టు సంఘాల పేరిట మాత్రం పదవులు, ఫలితాలు అనుభవించారు.మరికొందరు పైరవీలు,దందాలు చేసి బాగుపడ్డారు.ఇక అన్యాయమైంది సగటు పాత్రికేయుడే.అటు అక్రిడేషన్ అనే నిబంధన చూపెట్టి ప్రభుత్వ పథకాలకు వీరిని దూరం చేశారు.బీఆర్ఎస్ పాలనలో పైరవీలు చేసే కొందరు జర్నలిస్టు సంఘాల నేతలు మాత్రమే లబ్ధి పొందగలిగారు.మిగతా మెజార్టీ పాత్రికేయ లోకానికి శూన్యమే మిగిలింది.ఇదంతా ఒక ఎత్తయితే గడిచిన బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పాత్రికేయుల ప్రతిష్ఠను ఆ పార్టీ నేతలు పథకం ప్రకారం దిగజార్చారు. అడ్డుతగిలిన జర్నలిస్టులపై అక్రమకేసులతో అణగదొక్కారు. అక్రిడేషన్ అనే చిత్తు కాగితాన్ని జర్నలిజం డాక్టరేట్ పట్టాలాగా చూపెట్టి అక్రిడేషన్లను అంగడి సరుకుగా మార్చారు.మొత్తం పాత్రికేయ లోకాన్నే అక్రిడేషన్ అనే కంచెతో బంధించాలని చూశారు. కొందరు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులుల్కైతే హద్దులు దాటి పాత్రికేయులపై దుర్భాషలాడటంతోపాటు కొన్ని చోట్ల భౌతిక దాడులకు పాల్పడ్డారు.కేవలం వెయ్యి రూపాయలు డిమాండ్ చేశారంటూ దారిదోపిడీ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి జర్నలిస్టులను జైళ్లకు పంపించిన ఉదంతాలున్నాయి.ఉత్తర తెలంగాణలో కొందరు బీఆర్ఎస్ శాసనసభ్యులు కేటీఆర్ అండదండలతో పాత్రికేయులపై అనేక అరాచకాలకు పాల్పడ్డారు. ఇలా చెప్పుకుంటూపోతే అనేక ఆగడాలు.. అవమానాలు..ఈ పరిస్థితుల్లో బీఆర్ఎస్ పతనాన్ని ప్రతీ పాత్రికేయుడు కోరుకోవాల్సి వచ్చింది.జర్నలిస్టులంతా కోరుకున్నట్లుగా గడిచిన ఎన్నికల్లో కారు బోల్తాపడి పాలన హస్తగతమైంది.అయితే జర్నలిస్టుల సమస్య ఇంతటితో తీరిపోయిందనుకుంటే అంతకన్నా పొరపాటు మరొకటి లేదు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనైనా జర్నలిస్టుల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందా? అనే ప్రశ్న మొదలయింది.గతంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దుకుని ఫోర్త్ ఎస్టేట్ ప్రతిష్ఠను కాంగ్రెస్ పార్టీ కాపాడగలుగుతుందా? అనే చర్చ ఇప్పుడు నడుస్తోంది. అయితే బీఆర్ఎస్ ప్రతిష్ఠను సర్వనాశనం చేసిన కొందరు దళారీ పాత్రికేయ ముఠా నాయకులే మళ్లీ కండువాలు మార్చి కాంగ్రెస్ పంచన చేరుతున్నట్లుగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి వారితోనే గడిచిన ఎన్నికల్లో బీఆర్ఎస్ తుక్కుతుక్కుగా ఓడిపోయింది.మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది కాబట్టి మళ్లీ అదే పోకడతో ఇక్కడ కూడా పాత్రికేయులకు అన్యాయం చేసే ఎత్తుగడ వేస్తున్నట్లుగా సమాచారం ఉన్నది.మరికొందరు తమ వల్లే కాంగ్రెస్ పార్టీ గెలిచిందని తమకే ఈ ప్రభత్వ హయాంలో పదవులు వస్తాయంటూ అప్పుడే దందాలు షురూ చేసినట్లుగా వినికిడి.అలాగే కొన్ని కార్పోరేట్ మీడియాల్కైతే సీఎం రేవంత్ రెడ్డి తమకు అనుకూలుడనే సంకేతాలు ఇస్తూ అప్పుడే తమ పనులను కానిచ్చుకోవాలనే తలంపులో ఉన్నట్లుగా తెలుస్తోంది.ఇలా ఎవరికి వారు తమ పబ్బం గడుపుకోవాలని కాచుకుని ఉన్నారు.ఈ పరిస్థితుల్లో ఈ ప్రభుత్వ హయాంలోనైనా తమకు న్యాయం జరిగేనా? అనే అనుమానంలో సామాన్య జర్నలిస్టులు ఉన్నారు.అయితే పార్టీ పత్రికలు,కార్పోరేట్ మీడియాల్లో ఇమడలేక చాలామంది సీనియర్ పాత్రికేయులు సొంతంగా వివిధ రకాల మీడియాలను ఏర్పాటు చేసుకుని ప్రజాక్షేత్రంలో ఉన్నారు.అలాంటివారికి కేవలం అక్రిడేషన్ అనే నిబంధన చూపెట్టి ఇండ్ల జాగలు అందకుండా చేయడం తగదు.అలాగే రాష్ట్రవ్యాప్తంగా మండల విలేకర్లు ప్రజాక్షేత్రంలో ఉన్నారు.అలాంటివారికి కూడా ఇప్పటివరకూ ఇండ్ల జాగలు అందలేదు.అక్రిడేషన్ ఉంటేనే అన్నీ అన్నట్లుగా వ్యవహరిస్తే అక్రిడేషన్ అంగడి సరుకుగా మారింది. రూ.30 నుంచి 40 వేల రూపాయలు వెచ్చించి చాలామంది నాన్ జర్నలిస్టులు అక్రిడేషన్లు కొనుగోలు చేసి జర్నలిస్టులుగా చెలామణి అవుతున్నారు.వీరు ఏనాడు అక్షరాలు రాయరు.ప్రజల్లో ఉండరు.కేవలం అక్రిడేషన్ ఉన్నది కావున అన్ని సౌకర్యాలకు వారు అర్హులంటే ఇంతకన్నా దౌర్భాగ్యం మరొకటి లేదు.అలాగే మరికొందరు మూడు నాలుగు చోట్ల ఇండ్ల జాగలు దక్కించుకోగలిగారు.అందుకే అక్రిడేషన్ అనేది ప్రభుత్వ పథకాలకు కొలమానంగా చూడరాదని అంటారు.కేవలం సీనియారిటీ, సంస్థ ఇచ్చే ఐడీ కార్డులను ప్రామాణికంగా తీసుకుని నిజమైన పాత్రికేయులకు ఎలాంటి వివక్ష చూపెట్టకుండా అన్ని ప్రభుత్వ పథకాలను అందచేయాలి.ఇందుకోసం ఒక ఉన్నత స్థాయి కమిటీ వేయాల్సి ఉన్నది.ఈ కమిటీలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతోపాటు సీనియర్ పాత్రికేయులకు చోటు కల్పించి ఒక మంచి పరిష్కార మార్గాన్ని అన్వేషించాల్సిన అవసరం ఉన్నది.జర్నలిస్టులుగా ప్రభుత్వ గుర్తింపు దక్కాలంటే ఏది కొలమాణంగా ఉండాలనే విషయం మీద ఈ కమిటీ అధ్యయనం చేయాల్సి ఉన్నది.అలాగే అనివార్యమైన డిజిటల్ మీడియాని ప్రభుత్వం గుర్తించడానికి ఏ ఏ ప్రమాణాలను పాటించాలి? డిజిటల్ మీడియాల ఏర్పాటునకు ఉండాల్సిన నియమ నిబంధనలు ఏంటి? ఎవరు డిజిటల్ మీడియా జర్నలిస్టులు ? ఎవరు సోషల్ మీడియా కార్యకర్తలు? ఇలా అనేక ప్రశ్నలకు సమాధానం వెతకాల్సిన అవసరం ఉన్నది.నిజమైన పాత్రికేయం బతికి బట్టకట్టాలంటే ఏ చర్యలు తీసుకోవాలి? జర్నలిస్టులకు స్వీయ నియంత్రణ ఏమేర ఉండాలి? ఏది జర్నలిజం? ఏది యెల్లో జర్నలిజం? ఇలా అనేక సందేహాలకు సమాధానం వెతికి పాత్రికేయ ప్రతిష్ఠను మళ్లీ నెలకొల్పడానికి కొత్త ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.అప్పుడే జర్నలిస్టుల సమస్యల పరిష్కాం కొలిక్కి వచ్చే అవకాశం ఉన్నది.అలాకాకుండా కొందరు లాబీయిస్టులు,కార్పోరేట్ మీడియాల వలలో చిక్కుకుని గడిచిన ప్రభుత్వ పోకడలోనే పోతామంటే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పట్టక మానదు.పదేండ్లలో కేసీఆర్ ఎంత వ్యతిరేకత తెచ్చుకున్నారో రేవంత్ రెడ్డి కేవలం నాలుగు నెలల్లోనే అంతకన్నా వ్యతిరేకత మూటగట్టుకుంటారు.ఇందులో ఎలాంటి సందేహం అక్కర్లేదు.


**- అర్హులైన ప్రతీ జర్నలిస్టుకు ఇండ్ల జాగలు ఇవ్వాల్సిందే**

**- అక్రిడేషన్ చిత్తు కాగితమే..కొలమానం కారాదు**

**- జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తాం**

**- జనవరి నెలలో భారీ సభను నిర్వహిస్తాం - డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జాతీయ గౌరవాధ్యక్షుడు పి.విశ్వనాథ్**

రాష్ట్రంలో అర్హులైన ప్రతీ జర్నలిస్టుకు ఇండ్ల జాగలు ఇవ్వాల్సిందే.. అన్ని ప్రభుత్వ పథకాలు అందాల్సిందే..ఈ క్రమంలో ఎలాంటి వివక్ష, చిన్న పెద్ద అనే తారతమ్యం ఉండరాదు.అక్రిడేషన్ అనేది చిత్తు కాగితమే.దాన్ని అడ్డుపెట్టి జర్నలిస్టులకు అన్యాయం చేస్తామంటే ఊరుకునేది లేదు.గత ప్రభుత్వ హయాంలో జరిగిన పొరపాట్లను సరిచేసుకుని జర్నలిస్టుల సంక్షేమానికి ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలి.గత ప్రభుత్వ హయాంలో పాత్రికేయుల మీద పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి.జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఉన్నతస్థాయి కమిటీ వేసి అధ్యయనం చేయాలి. రాష్ట్రంలో ఉన్న పాత్రికేయ సంఘాలు, మెజార్టీ జర్నలిస్టుల అభిప్రాయలను తీసుకున్న తర్వాతనే మీడియా అకాడమీ ఛైర్మెన్‌ను నియమించాలి.ఎవరో కార్పోరేట్ పత్రిక అధిపతులు చెప్పారని పదవులు ఇస్తే మళ్లీ జర్నలిస్టులకు తీరని అన్యాయం జరుగుతుంది.కాంగ్రెస్ మీద పాత్రికేయులు పెట్టుకున్న ఆశలను నెరవేర్చాల్సిన బాధ్యత సీఎం రేవంత్ రెడ్డి మీద ఉన్నది. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం డిజెఎఫ్ పక్షాన అలుపెరగని పోరాటం చేస్తాం.జనవరి నెలలో భారీ సభను నిర్వహించి ప్రభుత్వం దృష్టికి జర్నలిస్టుల సమస్యలను తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తాం.



మానసాని కృష్ణారెడ్డి(కె.ఆర్)
సీనియర్ పాత్రికేయులు (9618616110)

## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన కాప్రా కాంగ్రెస్ నేతలు..



**తెలంగాణ వీణ/కాప్రా:** ఉప్పల్ నియోజకవర్గం కాప్రా సర్కిల్ 4వ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును బుదవారం తన ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిసారు ఇటీవల రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా దుద్దిళ్ల శ్రీధర్ బాబును కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు, అంతర్జాతీయ కబడ్డీ క్రీడా కారుడు గోల్డ్ మేడలిస్ట్ పోలే గౌని శ్రవణ్ కుమార్ గౌడ్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ పోలపాక అంజయ్య, ఎండీ అహ్మద్ జానిలు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహం లభ్యం




**తెలంగాణ వీణ/కూషాయిగూడ:** చర్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పారిశ్రామిక వాడలో రోడ్డు పక్కన చెట్టు క్రింద ఒక వ్యక్తి చనిపోయి ఉనట్లు గమనించిన స్థానికులు పోలీస్ లకు సమాచారం అందించారు,సంఘటన స్థలానికి చేరుకున్న పోలీస్ లు విచారించిగా (60) సంవత్సరాల వృద్ధుడు చనిపోయి ఉన్నటుగా నిర్ధారిచారు,స్థానికుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్‌కి తరలించినట్లు చర్లపల్లి పోలీస్‌లు తెలిపారు.

## ఆటో డ్రైవర్లకు రేవంత్ సర్కార్ గుడ్‌న్యూస్..!

**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి రాగానే.. మహిళలకు ఉచిత ప్రయాణం పథకాన్ని అమలు చేసిన విషయం తెలిసిందే. ఈ పథకం ద్వారా ఉపాధి కోల్పోయామంటూ ఆటో డ్రైవర్లు బాధపడుతున్నారు. కొందరైతే బాధతో కన్నీళ్లు కూడా పెట్టుకుంటున్నారు. ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు కూడా దిగారు. ఈ నేపథ్యంలోనే.. ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఉపశమనం కలిగించే ముచ్చట వినిపించింది. ఆటో డ్రైవర్లకు కచ్చితంగా న్యాయం చేస్తామని.. అప్పటి వరకు కొంచెం ఓపిక పట్టాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రజాభవన్‌లో కొనసాగుతోన్న ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. రెండు వైపులా భారీ క్యూలైన్లలో జనాలు బారులు తీరారు. ప్రజల సమస్యలను అధికారులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుంటున్నారు. ఈరోజు మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఉదయం 10 గంటలలోపు హాజరైన వారికి అవకాశం కల్పించారు. అయితే.. అందులో.. అగ్రి గోల్డ్ బాధితులు ఎక్కువగా ఉండటం గమనార్హం. ధరణి, పింఛన్లు, డబుల్ బెడ్ రూం ఇళ్ల లాంటి సమస్యలకు సంబంధించిన బాధితులు కూడా పెద్ద ఎత్తున తరలివచ్చారు. కాగా.. ఈరోజు ప్రజావాణి కార్యక్రమంలో పొన్నం పాల్గొన్నారు.ప్రజావాణి కార్యక్రమం చాలా బాగా జరుగుతుందని తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్.. ఆటో డ్రైవర్ల సమస్యపై కూడా స్పందించారు. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం వల్ల ఆటో వాళ్లు ఇబ్బంది పడుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఆటో వాళ్లు కూడా తమ సోదరులేనని.. వాళ్లకు కచ్చితంగా న్యాయం చేస్తా మన్నారు. ఆటో డ్రైవర్ల విషయంలో ప్రభుత్వపరంగా విధాన పరమైన నిర్ణయం తీసుకుంటామన్నారు. ఆటో యూనియన్లతో చర్చించి సమస్యలన్నింటికీ ఓ పరిష్కారం చూపి స్తామని మంత్రి హామీ ఇచ్చారు. అప్పటి వరకు కొంచెం ఓపిక గా ఉండాలని సూచించారు. అందరికీ న్యాయం జరిగేలా ప్రభు త్వ ఆలోచన ఉంటు ందన్నారు. ఎవరూ నిరశపడొద్దని.. త్వరలోనే మీ సమస్యలకు పరిష్కార మార్గం చూపుతామని పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 5126 దరఖాస్తులు వచ్చాయని మంత్రి తెలిపారు.

## సత్తమ్మ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించిన మర్కూక్ మండల పరిషత్ అధ్యక్షులు



**తెలంగాణ వీణ/సిద్దిపేట్ జిల్లా క్రైమ్ ప్రతినిధి:** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన కుమ్మరి సత్తమ్మ అనారోగ్యంతో చనిపోయినందున బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించిన మర్కూక్ మండల పరిషత్ అధ్యక్షులు (ఎంపీపీ ) పాండు గౌడ్ వారితో పాటుగా చెక్కలి రాములు జుట్టు సుధాకర్ మేకల శ్రీనివాస్ బోయిని లక్ష్మణ్ రాజు రమేష్‌లతో కలిసి అందించడం జరిగింది.

## కొండా దంపతులను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** వరంగల్ తూర్పు 34వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు కన్నొజు లావణ్య వంశీ మాజీ ఎమ్మెల్సీ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొండా మురళి తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా హైదరా బాదులోని వారి స్వగృహంలో కలిశారు వరంగల్ తూర్పులో కాంగ్రెస్ అత్యధిక మెజార్టీతో విజయం సాధించడంలో తాను భాగస్వామ్యం అయినందుకు చాలా సంతోషిస్తున్నాను ఎల్లప్పుడూ కొండా దంపతులకు సేవకురాలుగా ఉంటానని వారు తెలిపారు 34 వ డివిజన్ ప్రజలకు సేవ చేయడానికి తాను ఎల్లప్పుడూ సిద్దం గా వుంటానని లావణ్య తెలిపారు.

## గరిమెళ్ళ పాడు నర్సరీలో ఐటీడీఏ పిఓ

**- పండ్ల తోటల పరిశీలన - నర్సరీ అభివృద్ధి పై ఫోకస్**



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** చుంచుపల్లి మండలంలోని ప్రశాంతినగర్ గ్రామపంచాయతీ పరిధిలోని గరిమెళ్ళపాడు గ్రామాన్ని స్థానిక గిరిజనుల కోరిక మేరకు బుధవారం భద్రాచలం ఐటిడిఏ అధికారి ప్రతీక్ జైన్ సందర్శించడం జరిగింది. రహదారి ప్రతిపాదన రైల్వే ట్రాక్ పై వంతెన నిర్మాణం మామిడి జామ తోటల అభివృద్ధి స్థానికులకు ఈ తోటల యందు ఉపాధి కల్పించుట ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డ్స్ ఎకరం భూమిలో మునగ పెంపకం మొదలగు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమ ంలో చుంచుపల్లి తహసిల్దార్ కృష్ణ, మందా మంగమ్మ ఎంపీడీ వో, గుంటి సత్యనారాయణ ఎంపీవో, సర్పంచ్ పద్మ, డేవిడ్ రాజు, ఐటీడీఏ ఏపీవో సురేష్, పంచాయతీ కార్యదర్శులు రఘు, భాష, ఉపేందర్, ఈజీఎస్ ఏపీవో రఘుపతి, ఈసీ పిల్లి నాగరాజు, టిఏ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణ చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**తెలంగాణ వీణ/కామారెడ్డి జిల్లా ప్రతినిధి:** బుధవారం కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల తసిల్దార్లతో మాట్లాడారు. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులపై సూచనలు, సలహాలు ఇచ్చారు. మండలాల వారిగా మృతి చెందిన ఓటర్లు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఒక వ్యక్తి పేరు రెండు చోట్ల డబుల్ ఓట్ల ల వివరాలు సేకరించి, వారికి నోటీసులు అందజేసి ఒకచోటే జాబితాలో పేరు ఉండే విధంగా చూడాలని తెలిపారు. జనవరి ఒకటి 2024 నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కోసం దరఖాస్తులు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని కోరారు. మృతి చెందిన వారి పేర్లు ఓటర్ల జాబితా నుంచి తొలగించాలని చెప్పారు. ఓటు హక్కు కలిగి ఉండి ఇతర ప్రాంతాలకు వెళితే వారికి నోటీసులు ఇచ్చి తొలగించాలని సూచించారు. ధరణిలో పెండింగ్ ఫైల్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## బోన్ క్యాన్సర్‌తో బాధపడుతున్న అబ్బాయిని సీఎం దృష్టికి తీసుకెళ్లిన మంత్రి కొండ సురేఖ



**తెలంగాణ వీణ/ వరంగల్ ప్రతినిధి:** హన్మకొండ జిల్లాలోని రెడ్డి కాలనీకి చెందిన మహమ్మద్ నసిమ్ హైమద్ దంపతులకు ఇద్దరు అబ్బాయిలు చిన్న అబ్బాయి ఎండీ ఆదిల్ హైమాద్ కు కొంత కాలంగా బొన్ క్యాన్సర్ తో బాధ పడుతున్నారు లక్షలలో వైద్యం చేయించలేక పేదరికంతో బాధపడుతున్న ఆ కుటుంబం మంత్రి కొండ సురేఖ కు కలిసి వారి భాదను విన్నవించారు చలించిపోయిన మంత్రి కొండ సురేఖ వెంటనే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చి సమస్య తీవ్రతను తెలియజేశారు వెనువెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులకు చెప్పి వారికి అయ్యే ఖర్చు ప్రభుత్వం భరిస్తుంది అని హామీ ఇచ్చారు పేద ప్రజల వైద్యానికి మన ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆపదలో ఉన్న రోగులను ఆదుకునేందుకు అన్ని విధాల అండగా ఉంటామని మంత్రి అన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా మన ప్రభుత్వం పని చేస్తుందని ఆర్థిక స్థోమత కారణంగా ఎవరు దిగులుపడవద్దు వారికి మన ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి అండగా వున్నారు అని మంత్రి సురేఖ అన్నారు.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పేద ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందాన్నారు ప్రజా వైద్య సమస్యల దృష్ట్యా ఆరోగ్య శ్రీ 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచిన ఘనత మన ప్రభుత్వం కు దక్కుతుంది అని అటవీశాఖ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.

## మహిళల ఉద్యోగులకు ఆటల పోటీలు




**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** కొత్తగూడెం ఏరియాలోని లేడీస్ క్లబ్ మహిళలకు, కొత్తగూడెంలో పనిచేయు మహిళల ఉద్యోగులకు జిఎం కార్యాలయంలోని మహిళల ఉద్యోగులకు కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయం నందు బుధవారం ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా సేవ ప్రెసిడెంట్ జి.మధురవాణి షాలేం రాజు హాజరై పోటీలను ప్రారంభించారు. పోటీలో గెలుపొందిన వారికి శనివారం ప్రగతి వనం నందు జరుగు సింగరేణి దినోత్సవ వేడుకలలో బహుమతుల ప్రధానం చేయడం జరుగుతుంది.కొత్తగూడెం ఏరియా సేవ ప్రెసిడెంట్ జి.మధురవాణి షాలేం రాజుతో పాటు పద్మజా రాణి కోటి రెడ్డి, ఏజీఎం (ఎఫ్ అండ్ ఏ) కే.సుమలత, పిఎం బి.శివకేశవరావు, డివైపిఎం, జీకే ఓసి ఎం.శ్రవణ్ కుమార్, కో–ఆర్డినేటర్ సాగర్, కొత్తగూడెం ఏరియాలోని లేడీస్ క్లబ్ మహిళలు కొత్తగూడెంలో పనిచేయు మహిళల ఉద్యోగులు జిఎం కార్యాలయంలోని మహిళల ఉద్యోగులు పాల్గొన్నారు.

## సమాచార కరపత్రం భక్తులకు ఉపయోగకరం

**- భద్రాద్రి జిల్లా కలెక్టర్ ప్రియాంక**




**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** ముక్కోటి వైకుంఠ ఏకాదశి మహోత్సవాలకు భద్రాచలం విచ్చేయు భక్తులకు సమాచార కర పత్రం ఉపయోగ పడుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో సమాచార పౌర సంబంధాల శాఖ తయారు చేసిన సమాచార కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉత్సవాల సమాచారాన్ని భక్తులు తెలుసుకోవడానికి ఈ కరపత్రం ఉపయోగపడు తుందని చెప్పారు. ఈ కరపత్రంలో దేవస్థానానికి సంబంధించిన సమగ్ర సమాచారంతో పాటు బస్సులు, రైళ్లు సమాచారం, ప్రసాదపు కౌంటర్లు, మరుగుదొడ్లు, పార్కింగ్ స్థలాలు, ప్రాథమిక వైద్య కేంద్రాలు తదితర సమాచారం పొందుపరచడం జరిగిందని చెప్పారు. అలాగే భక్తులకు సమాచారం అందించడానికి సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిపిఆర్ఓ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ మధుసూదన్ రాజు, డిపిఆర్వో శ్రీనివాస్, జడ్పి సీఈఓ విద్యాలత, వైద్యాధికారి డాక్టర్ శిరీష, మైనార్టీ సంక్షేమ అధికారి సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల ఏర్పాట్లకు ఇప్పటినుండే సిద్ధం కావాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**




**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** వచ్చే పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన ఏర్పాట్లను ఇప్పటినుండే సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్లను, జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు.బుధవారం ఆయన హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈఆర్వోలతో పార్లమెంటు ఎన్నికల సంసిద్ధతపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శాసనసభ ఎన్నికలకు రూపొందించినట్లుగానే పార్లమెంటు ఎన్నికలకు అసెంబ్లీ సెగ్మెంట్ వారిగా జిల్లా ఎన్నికల నిర్వహణ ప్రణాళికను తయారు చేయాలని సిఈఓ ఆదేశించారు. పార్లమెంటు ఎన్నికలలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సేవలను ఓపివోలుగా వినియోగించు కునేందుకు తక్షణమే వారి డేటాను సేకరించాలని తెలిపారు. సెక్టోరల్ అధికారులను గుర్తించి శిక్షణ ఇవ్వాలని చెప్పారు. ఇప్పటినుండే వీడియో సర్వేలెన్సు బృందాల గుర్తింపు, ఆయా సెగ్మెంట్ల వారిగా సహాయ వ్యయపరిశీలకుల నియామకం చేపట్టాలని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా అభ్యర్థులు ఆయా పార్టీలు చేసే ఖర్చులకు సంబంధించి వ్యయనిర్ధారణకై రేట్ చార్టును ఫైనల్ చేయాలని తెలిపారు. ఈ మొత్తం 9 కార్యక్రమాలకు సంబంధించి డిసెంబర్ 31 లోగా అన్ని పూర్తి చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఓటరు జాబితా సవరణలో భాగంగా స్వీకరించిన పెండింగ్లో ఉన్న అన్ని ఫారాలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ సందర్భంగా సీఈవో పార్లమెంటు ఎన్నికల రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాటు సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా, అడనపు కలెక్టర్ పి.రాంబాబు, కొత్తగూడెం ఆ ర్. డి ఓ శిరీష, భూ సేకరణ విభాగం ప్రత్యేక ఉప కలెక్టర్ కార్తిక్ తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఫ్లెక్సీలు చింపిన దుండగులు



**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** వరంగల్ తూర్పు నియోజకవర్గం కాశీబుగ్గ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఫ్లెక్సీలను చింపిన గుర్తు తెలియని వ్యక్తులు.ఫ్లెక్సీలు చింపిన విషయం కలకలం రేపుతోంది.ఎన్నికల ప్రచారంలో కాశీబుగ్గ నుండి మొదలైన మాటల అలజడి తెలిసిన విషయమే.రాత్రి పూట ఫ్లెక్సీలు చింపిన దుండగుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆ దుండగులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేస్తున్నారు స్థానిక పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేయనున్న కాశీబుగ్గ కాంగ్రెస్ యూత్ నాయకులు బిఅర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే ఓటమిని జీర్ణించుకోలేని కొందరు చిల్లర పనులు చేస్తూ ఇలా ఫ్లెక్సీలు చింపడం మమ్మల్ని రెచ్చగొట్టడం సరికాదు అని తెలియచేస్తూ ఫ్లెక్సీలు చింపిన సంఘటన పట్ల తీవ్రంగా కండిస్తున్నాం అని కాంగ్రెస్ యూత్ నాయకులు సిలివేరు రాజు అన్నారు ఈ కార్యక్రమంలో రాకేష్ రెడ్డి అజార్ రాజేష్ నవీన్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టడుగు వర్గాల వారికి కేంద్ర ప్రభుత్వ పథకాలు అందాలి

**- జిల్లా ప్రభారి అధికారి రవిష్ ప్రసాద్**




**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దారిద్య రేఖకు దిగువనున్న అట్టడుగు వర్గాల దరిచేరాలన్న లక్ష్యంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర చేపట్టినట్లు భారత ప్రభుత్వ డిప్యూటి సెక్రటరీ, జిల్లా ప్రభారి అధికారి రవిష్ ప్రసాద్ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయ మిని సమావేశపు హాలులో రెవెన్యూ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు డాక్టర్ పి.రాంబాబు, జి.మధుసూదన్ రాజులతో కలసి బ్యాంకు వ్యవసాయ ఉద్యాన విద్యా వైద్య గిరిజన విద్యా పంచాయతీ మిషన్ భగీరథ ఈడిఎం మున్సిపల్ కమిషనర్లు తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవిష్ ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందచేయాలని చెప్పారు. పథకాలు లబ్ధిదారుల చెంతకు తీసుకెళ్ళడమే కాకుండా నూతనంగా అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు ఈ నెల 16 నుండి జనవరి 26 తేదీ వరకు "వికసిత్ భారత్ సంకల్ప యాత్ర" ద్వారా అవగాహన కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టినట్లు చెప్పారు.జిల్లాలోని 481 గ్రామ పంచాయతీలు, 4 మున్సిపాలిటీలల్లో వికసిత్ కార్యక్రమంపై ప్రచార అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. పేద ప్రజలకు పారిశుద్ధ్యం ఆర్థిక సహాయం ఎల్పీజీ కనెక్షన్లు ఇండ్లు ఆహార భద్రత పౌష్టికాహారం వైద్యం విద్య స్వచ్ఛమైన తాగునీరు నాణ్యమైన విద్య అందించడంలో భాగంగా అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఇట్టి అర్హులైన లబ్ధిదారులకు చేరేలా అవగాహన కల్పించడంతో పాటు కొత్త లబ్ధిదారులను గుర్తించి అవగాహన కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ వికసిత్ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈఓ విద్యాలత, ఎల్డిఎం రామిరెడ్డి, విద్యాశాఖాధికారి వెంకటేశ్వర చారి, జిల్లా వైద్యాది కారి డాక్టర్ శిరీష, వ్యవసాయ అధికారి అభిమన్యుడు, ఉద్యాన అధికారి జినుగు మరియన్న, మిషన భగీరథ ఈఈ తిరుమలేష్, మున్సిపల్ కమిషర్లు తదితరులు పాల్గొన్నారు.

## గురిజాల రైస్ మిల్లులో అక్రమంగా దోడ్డు బియ్యాన్ని కొని సన్న బియ్యంగా మారుస్తున్న వైనం

**- చూచి చూడనట్టుగా వ్యవహరిస్తున్న విజిలెన్స్ అధికారులు, పౌరసరఫరాల శాఖ అధికారులు**



**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** వరంగల్ జిల్లా నర్సంపేట మిల్లర్ల అక్రమ దందా జోరుగా సాగుతున్నది ప్రభుత్వానికే ఎగనామం పెట్టేలా మిల్లర్ వ్యవహరిస్తున్నారు కష్టమ్ మిల్లింగ్ రైస్ కింద పౌరసరఫరాల శాఖ ఇచ్చిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసి ఇవ్వాల్సిన బియ్యాన్ని బ్లాక్ మార్కెటుకు తరలిస్తూ దొడ్డు బియ్యాన్ని,సన్న బియ్యంగా పాలిష్ చేసి అక్రమంగా అర్జిస్తున్నారు మిల్లర్లపై సంబంధిత అధికారుల పర్యవేక్షణకు కరువు అవడంతో సర్కార్కే టోకరా పెడుతున్నారు ఇది వరంగల్ జిల్లా నర్సంపేట మండలం గురజాల రైస్ మిల్లులో గోలి రవి అనే వ్యక్తి దొడ్డు బియ్యం కొని సన్నబియంగా మారుతున్న వైనం అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోకుండా చోద్యం చూస్తున్న విజిలెన్స్ అధికారులు రైస్ మిల్లర్లు వద్దకు జర్నలిస్టు లు వెళ్లి ఇదేమిటని నిలదీస్తే నోటికి వచ్చినట్లు దుర్భాషలాడుతు విలేకరులపై దాడి యత్నించిన గోలి రవి అతిథిగా ప్రవర్తించి మహా అంటే మీరు ఏం చేస్తారు రా మూడు క్వింటాళ్ల నుంచి నాలుగు క్వింటాళ్ల బియ్యం పోతాయి అంతకన్నా మీరు ఏం పీకుతారు రా ఎవరి కి చెప్పుకుంటావో ఎవరికి కంప్లైంట్ ఇస్తావో అని బెదిరిస్తున్నాడు గతంలో ఇద్దరి విలేకరులపై కూడా దాడికి యత్నం చేసిన గోలి రవి విలేకరులు అంటే బిచ్చగాళ్లు అడుక్కొని తినేటోళ్లు మీరు నన్ను ఏం చేయలేరు అని మండిపడ్డాడు తాలూక వ్యాప్తంగా కొందరు రైస్ మిల్లర్లు సీఎంఆర్ కష్టం మిల్లింగ్ రైస్ కోసం కేటాయించిన ధాన్యాన్ని పక్కదారి పట్టిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి గత కొన్ని నెలల క్రితం గురజాల రైస్ మిల్లు విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేపట్టారు అక్రమంగా బియ్యం అన్లోడ్ చేసినట్టు గుర్తించి కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే కాగా గత పది సంవత్సరాలుగా నడుస్తున్న దందా రైస్ మిల్ యజమాని అధికారులకు డబ్బు ముట్టజెప్పి మళ్లీ తిరిగి అదే దందా వ్యాపారం చేస్తున్నాడు జిల్లావ్యాప్తంగా చాలామంది రైస్ మిల్లులు గోధుమలలో నిల్వచేసి ధాన్యాన్ని లారీల్లో ఇతర రాష్ట్రాల్లో తరలిస్తున్న సొమ్ము చేసుకుంటున్నారు ప్రభుత్వం కేటాయించిన బియ్యాన్ని ఎఫ్ సి ఐ కి అప్పగించవలసి ఉండగా చాలా చోట్ల ఇది జరగడం లేదు దళారుల ద్వారా రేషన్ బియ్యం కొనుగోలు చేస్తూ వాటిని పాలిష్ చేసి తిరిగి ఎఫ్ సి ఐ కి అప్పగిస్తున్నారు ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు తెలియదా అన్నది సందేహం గానే ఉంది సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు నిఘా ఉంచి రైస్ మిల్లర్ యజమాని రవి పై చర్యలు చేపడితే ఇలాంటి తప్పులు జరగవని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

# సాత్విక్, చిరాగ్ జోడీకి ఖేల్ రత్న

**న్యూఢిల్లీ:** జాతీయ క్రీడా అవార్డులను కేంద్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించింది. 2023 సంవత్సరానికిగాను కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఈ అవార్డులను వెల్లడించింది. భారత స్టార్ బ్యాడ్మింటన్ జోడీ సాత్విక్ సాయిరాజ్‌చిరాగ్ శెట్టి దేశ అత్యుత్తమ క్రీడ పురస్కారం మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్ర్న అవార్డును అందుకోనున్నారు. ఈ ఏడాది పురుషుల డబుల్స్ బ్యాడ్మింటన్‌లో తెలుగుతేజం సాయిరాజ్, చిరాగ్ శెట్టిలు అసాధారణ ఆటను కనబరిచారు. ఆసియా క్రీడల్లో స్వర్ణంతో పాటు పలు టైటిల్స్‌ను తమ ఖాతాలో వేసుకున్నారు. దీంతో ఈ జోడీ అత్యున్నత క్రీడా పురస్కారం ఖేల్ర్న లభించింది. మరోవైపు తెలంగాణ యువ షూటర్ ఇషా సింగ్‌కు అర్జున అవార్డు లభించింది. తెలంగాణకు చెందిన బాక్సర్ మహ్మద్ హుస్సాముద్దీన్‌కు కూడా అర్జున అవార్డు వరించింది. భారత స్టార్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమికి ప్రతిష్టాత్మకమైన అర్జున అవార్డు దక్కింది. భారత అంధుల క్రికెట్ టీమ్ కెప్టెన్ అజయ్ రెడ్డికి కూడా అర్జున అవార్డు లభించింది. ఈ ఏడాది 26 మంది క్రీడాకారులకు అర్జున అవార్డులను అందజేయనున్నారు. దీంతో పాటు ద్రోణాచార్య అవార్డు రెగ్యులర్ కేటగిరీలో ఐదుగురు ఎంపికయ్యారు. వచ్చే ఏడాది జనవరి 9న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ అవార్డులను ప్రదానం చేస్తారు. కాగా, 2023 సంవత్సరానికిగాను జీవిత సాఫల్య పురస్కారం మంజుషా కన్వర్ (బ్యాడ్మింటన్), వినీత్ కుమార్ శర్మ (హాకీ), కవిత సెల్వరాజ్ (కబడ్డీ)లకు దక్కింది. ద్రోణాచార్య రెగ్యులర్ కేటగిరిలో లలిత్ కుమార్ (రెజ్లింగ్), ఆర్.బి.రమేశ్ (చెస్), మహావీర్ ప్రసాద్ సైని (పారా అథ్లెటిక్స్), శివేంద్ర సింగ్ (హాకీ), గణేష్ ప్రభాకర్ (మల్లకంబ్)లను అవార్డులు లభించాయి. లైఫ్‌టైమ్ కేటగిరీలో జస్కీరత్ సింగ్ (గోల్ఫ్), భాస్కరన్ (కబడ్డీ), జయంత కుమార్ (టిటి)లకు ద్రోణాచార్య అవార్డులు దక్కాయి.



### అర్జున విజేతలు వీరే..

ఓజస్ ప్రవీణ్ (ఆర్చరీ), అదితి గోపీచంద్ (ఆర్చరీ), శ్రీశంకర్ (అథ్లెటిక్స్), పారుల్ చౌదరి (అథ్లెటిక్స్), మహ్మద్ హుస్సాముద్దీన్ (బాక్సింగ్), ఆర్ వైశాలి (చెస్), మహ్మద్ షమి (క్రికెట్), అనూష్ అగర్వాలా (ఈక్వెస్ట్రియన్), దివ్యకృతి సింగ్ (ఈక్వెస్ట్రియన్ డ్రస్సెజ్), దీక్షా దాగర్ (గోల్ఫ్), నస్రీన్ (ఖోఖో), పింకి (లాన్ బౌల్స్), ఐశ్వరీ ప్రతాప్ సింగ్ తోమర్ (షూటింగ్), ఇషా సింగ్ (షూటింగ్), పవన్ కుమార్ (కబడ్డీ), సుశీల చాను (హాకీ), ప్రాచీ యాదవ్ (పారా కానోయింగ్), అజయ్ రెడ్డి (అంధుల క్రికెట్), శీతల్ దేవి (పారా ఆర్చరీ), అంతిమ్ (రెజ్లింగ్), నౌరెమ్ రోషిబినా దేవి (వుషూ), సునీల్ కుమార్ (రెజ్లింగ్), అహికా ముఖర్జీ (టిటి), హరీందర్ పాల్ సింగ్ సంధు (స్క్వాష్), రితూ నేగి (కబడ్డీ), క్రిషన్ బహదూర్ పాఠక్ (హాకీ).

### ఇషా, మొహమ్మద్‌లకు ఎంఎల్‌సి కవిత అభినందనలు..

షూటింగ్, బాక్సింగ్ విభాగంలో అర్జున అవార్డుకు ఎంపికైన తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఇషా సింగ్, మొహమ్మద్ హుసాముద్దీన్‌లకు ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత ట్విట్టర్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. మీ ప్రతిభ, కృషి ప్రపంచ వేదికపై భారత దేశానికి కీర్తిని తెచ్చిపెట్టాయని, ఇది ప్రారంభం మాత్రమేనన్నారు.

# ధోనీ జట్టులో సిరిసిల్ల చిన్నోడు!




సిరిసిల్లకు చెందిన ఓ కుర్రాడు ఏకంగా ధోని నాయకత్వం వహిస్తున్న చెన్నై సూపర్ కింగ్స్ లో చోటు దక్కించుకున్నాడు. ఇప్పుడు నెట్టింట అతని పేరు వైరల్ గా మారింది. అతని పుట్టుపూర్వోత్తరాల గురించి క్రికెట్ అభిమానులు తెగ వెతికేస్తున్నారు. ఇంతకీ ఆ కుర్రాడి పేరు.. అవనీశ్ రావు. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ కు చెందిన అవనీత్ ను చెన్నై జట్టు 20 లక్షల బేసిక్ ధరకే కొనుగోలు చేసింది. 18 ఏళ్ల అవనీశ్ వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ గా అండర్ 19 జట్టులో సత్తా చూపించాడు. మొన్న నవంబర్ లో జరిగిన అండర్ 19 టోర్నమెంటులోనూ మెరుపులు మెరిపించాడు. భారత్– ఏ జట్టులో ఆడిన అవనీశ్, బి జట్టుపై 163 పరుగుల భారీ స్కోరు చేసి, అందరి దృష్టినీ ఆకర్షించాడు. అవనీశ్ లెఫ్ట్ హ్యాండర్. వచ్చే ఏడాది దక్షిణాఫ్రికాలో జరిగే అండర్ 19 ప్రపంచ కప్ టోర్నీలో ఆడే భారత జట్టుకు అవనీశ్ ఎంపికయ్యాడు.

# రెండో వన్డేలో సౌతాఫ్రికా ఘన విజయం




**గెబెహరా:** భారత్‌తో మంగళవారం జరిగిన రెండో వన్డేలో దక్షిణాఫ్రికా 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ విజయంతో సౌతాఫ్రికా సిరీస్‌ను 11తో సమం చేసింది. 212 పరుగుల లక్ష్యాన్ని సౌతాఫ్రికా 42.3 ఓవర్లలో కేవలం రెండు వికెట్లను మాత్రమే కోల్పోయి ఛేదించింది. ఓపెనర్లు రీజా హెండ్రిక్స్ (52), టోనీ డి జోర్జి 119 (నాటౌట్) అద్భుత బ్యాటింగ్‌తో జట్టును గెలిపించారు. కీలక ఇన్నింగ్స్ ఆడిన జోర్జి 9 ఫోర్లు, ఆరు సిక్సర్లతో అజేయంగా 119 పరుగులు చేశాడు. డుస్సెన్ (36) తనవంతు పాత్ర పోషించాడు. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా 46.2 ఓవర్లలో 211 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్ రుతురాజ్ (4) విఫలమయ్యాడు. వన్‌డౌన్‌లో వచ్చిన తిలక్‌వర్మ (10) కూడా నిరాశ పరిచాడు. సాయి సుదర్శన్, కెప్టెన్ రాహుల్ అద్భుత బ్యాటింగ్‌తో జట్టును ఆదుకున్నాడు. ఇద్దరు ప్రత్యర్థి జట్టు బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ స్కోరును ముందుకు నడిపించారు. కీలక ఇన్నింగ్స్ ఆడిన సాయి సుదర్శన్ ఏడు ఫోర్లు, ఒక సిక్సర్‌తో 62 పరుగులు చేశాడు. ఇక కెప్టెన్సీ ఇన్నింగ్స్‌తో అలరించిన రాహుల్ ఏడు బౌండరీలతో వేగంగా 56 పరుగులు చేశాడు. రింకు సింగ్ (17), సంజు శాంసన్ (12), అక్షర్ పటేల్ (7) విఫలమయ్యారు. సఫారీ బౌలర్లలో బర్గర్ మూడు, హెండ్రిక్స్, మహారాజ్ రెండేసి వికెట్లు పడగొట్టారు.

# మిఛెల్.. జిగేల్

**దుబాయి:** ఐపిఎల్ మినీ వేలం పాట క్రికెటర్లపై కనక వర్షం కురిపించింది. దుబాయి వేదికగా మంగళవారం జరిగిన వేలం పాటలో ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ మిఛెల్ స్టార్ ఐపిఎల్ చరిత్రలోనే అత్యధిక ధర పలికిన ఆటగాడిగా నయా చరిత్ర లిఖించాడు. తాజా వేలం పాటలో స్టార్క్ ఏకంగా రూ. 24.75 కోట్ల ధరను పలికాడు. ఐపిఎల్‌లో ఇప్పటి వరకు ఏ క్రికెటర్‌కు కూడా ఇంత పెద్ద మొత్తంలో ధర లభించలేదు. కోల్‌కతా నైట్‌రైడర్స్ ఈ భారీ మొత్తాన్ని వెచ్చించి స్టార్క్‌ను సొంతం చేసుకుంది. ఇక ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ కూడా రికార్డు ధరకు అమ్ముడు పోయాడు. అతన్ని సన్‌రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యం రూ. 20.5 కోట్లకు కొనుగోలు చేసింది. న్యూజిలాండ్ విధ్వంసక ఆటగాడు డారిల్ మిఛెల్ కూడా కళ్లు చెదిరే ధరను పలికాడు. అతని కోసం చెన్నై సూపర్ కింగ్స్ ఏకంగా రూ. 14 కోట్లను వెచ్చించింది. మరోవైపు భారత యువ ఫాస్ట్ బౌలర్ హర్షల్ పటేల్ కూడా మినీ వేలం పాటలో జాక్‌పాట్ కొట్టాడు. అతని కోసం ఫ్రాంచైజీలు తీవ్రంగా పోటీ పడ్డాయి. చివరికి పంజాబ్ కింగ్స్ రూ. 11.75 కోట్లను వెచ్చించి సొంతం చేసుకుంది. ఇక వెస్టిండీస్ యువ ఆల్‌రౌండర్ అల్జారీ జోసెఫ్ కూడా వేలం పాటలో కళ్లు చెదిరే ధరకు అమ్ముడు పోయాడు. అతన్ని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఏకంగా రూ. 11.50 కోట్లకు దక్కించుకుంది. ఆస్ట్రేలియా స్టార్ ఆటగాడు స్పెన్సర్ జాన్సన్ కూడా వేలం పాటలో కళ్లు చెదిరే ధరను పలికాడు. అతన్ని గుజరాత్ టైటాన్స్ రూ. 10 కోట్లను వెచ్చించడం గమనార్హం.

### సమీర్ రిజ్వీ సంచలనం..

ఇదిలావుంటే భారత్‌కు చెందిన అన్‌క్యాప్డ్ ఆటగాడు సమీర్ రిజ్వీ వేలం పాటలో పెను ప్రకంపనలు సృష్టించాడు. ఇప్పటి వరకు ఒక్క అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ కూడా ఆడని ఉత్తర్‌ప్రదేశ్ యువ సంచనలం సమీర్ మినీ వేలం పాటలో ఏకంగా రూ. 8.4 కోట్లకు అమ్ముడు పోయాడు. అతని కోసం చెన్నై సూపర్ కింగ్స్ భారీ మొత్తాన్ని వెచ్చించింది. దేశవాళీ క్రికెట్‌లో సమీర్ విధ్వంసక బ్యాటింగ్‌తో అలరించాడు. దీంతో అతన్ని సొంతం చేసుకునేందుకు ఫ్రాంచైజీలు తీవ్రంగా పోటీ పడ్డాయి. దీంతో




రూ. 20 లక్షల కనీస ధరతో వేలం పాట బరిలోకి దిగిన రిజ్వీ ఏకంగా రూ. 8.4 కోట్లకు అమ్ముడు పోవడం విశేషం. మరో అన్‌క్యాప్డ్ ఆటగాడు కుమార్ కుషాగ్రా కూడా మినీ వేలం పాటలో భారీ ధరను పలికాడు. అతన్ని రూ. 7.20 కోట్లను వెచ్చించి ఢిల్లీ క్యాపిటల్స్ కొనుగోలు చేసింది. దేశవాళీ క్రికెట్‌లో కుషాగ్రాకు ఉన్న రికార్డులను దృష్టిలో పెట్టుకుని ఫ్రాంచైజీలు అతన్ని సొంతం చేసుకునేందుకు తీవ్రంగా పోటీ పడ్డాయి. చివరికి ఢిల్లీ భారీ మొత్తం ధరకు సొంతం చేసుకుంది. మరో విధ్వంసక ఆటగాడు షారుఖ్ ఖాన్ కూడా భారీ ధరకు అమ్ముడు పోయాడు. రూ. 60 లక్షల బేస్ ప్రైస్‌తో బరిలోకి దిగిన షారుఖ్ ఏకంగా రూ. 7.4 కోట్ల ధరను పలికాడు. అతన్ని గుజరాత్ టైటాన్స్ సొంతం చేసుకుంది. దీంతో పాటు శివమ్ మావి, శుభమ్ దూబే, ఉమేశ్ యాదవ్ తదితరులు కూడా భారీ ధరకు అమ్ముడు పోయారు.

# చెలరేగుతున్న సఫారి బౌలర్లు.. ఆచితూచి ఆడుతున్న భారత్

సెయింట్ జార్జ్ పార్క్ వేదికగా భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య రెండో వన్డే జరుగుతోంది. ఈ మ్యాచ్ లో టాస్ ఓడి బ్యాటింగ్ చేపట్టిన టీమిండియాకు ఆదిలోనే షాక్ తగిలింది. స్వల్ప వ్యవధిలో భారత్ రెండు కీలక వికెట్లు కోల్పోయింది. ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్, 4 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద



పెవిలియన్‌కు చేరాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన తిలక్ వర్మ(10) స్వల్ప వ్యవధిలోనే ఔటై నిరాశపర్చాడు. దీంతో భారత్ 16 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 56 పరుగులు చేసింది. ప్రస్తుతం క్రీజులో మరో ఓపెనర్ సాయి సుదర్శన్(37), కెప్టెన్ కెఎల్ రాహుల్(2)లు ఉన్నారు.



తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
సినిమా
గురువారం 21 డిసెంబర్ 2023



# 'ఈగల్'తో జనవరి 13న కుమ్మేద్దాం..




మాస్ మహారాజా రవితేజ యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ 'ఈగల్' సంక్రాంతి కానుకగా జనవరి 13న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సినిమా టీజర్, ఫస్ట్ సింగిల్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ రెండూ రవితేజను మునుపెన్నడూ లేని మాస్, యాక్షన్- ప్యాక్డ్ అవతార్‌లో చూపించాయి. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించిన ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో లాంచ్ చేశారు. యాక్షన్, డ్రామా, లవ్, ఎమోషన్‌తో ట్రైలర్ ప్యాక్డ్‌గా వుంది.ఇంతకుముందు విజయవంతమైన కార్తికేయ 2 చిత్రానికి రాసిన మణిబాబు కరణం పవర్‌ఫుల్ డైలాగ్‌లు రాశారు. కార్తీక్ ఘట్టమనేని లార్జర్ దెన్ లైఫ్ కథతో రవితేజను చాలా అద్భుతంగా చూపించారు. టేకింగ్ టాప్ క్లాస్. కార్తీక్ ఈ సినిమా ఎడిటర్, మణిబాబు కరణంతో కలిసి స్క్రీన్ ప్లే రాశారు. రవితేజ రెండు విభిన్నమైన గెటప్‌లలో వైవిధ్యం చూపించారు. అతను క్లీన్ షేవ్ లుక్‌లో లవర్‌బాయ్‌గా కనిపిస్తుండగా, గడ్డం, పొడవాటి జుట్టుతో వైల్డ్, రగ్గడ్‌గా కనిపించారు. ఈ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో మాస్ మహారాజా రవితేజ మాట్లాడుతూ "ఈ సినిమాతో కార్తీక్ రూపంలో మరో మంచి దర్శకుడు రాబోతున్నాడు. సినిమా చాలా బావుంటుంది.తనకి మంచి పేరు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా. హీరోయిన్స్ కావ్య, అనుపమ చక్కగా నటించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నా హోమ్ ప్రొడక్షన్ లాంటింది. నిర్మాత టిజి విశ్వ ప్రసాద్‌తో మరొక చిత్రం ప్రారంభించబోతున్నాము. దీనితో కలసి హ్యాట్రిక్ హిట్ అయిపోవాలని కోరుకుంటున్నాను.. 'ఈగల్' సినిమాతో జనవరి 13న కుమ్మేద్దాం"అని అన్నారు. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ.. "గత ఏడాది రవితేజతో 'ధమాకా' అనే బ్లాక్ బస్టర్ హిట్ ఇచ్చాం. ఈ సంక్రాంతికి 'ఈగల్'తో నెక్స్ బ్లాక్‌బస్టర్‌కి సిద్ధమవుతున్నాము"అని తెలిపారు. దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని మాట్లాడుతూ ఈగల్ సినిమా పండక్కి గొప్ప థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే చిత్రమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనుపమ పరమేశ్వరన్, కావ్య థాపర్, నవదీప్, శ్రీనివాస్ అవసరాల తదితరులు పాల్గొన్నారు.

# బిగ్‌బాస్ విన్నర్ పల్లవి ప్రశాంత్ అరెస్ట్




బిగ్‌బాస్ విన్నర్ పల్లవి ప్రశాంత్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. గజ్వేల్ మండలం కొల్గూరులో బుధవారం సాయంత్రం జూబ్లీహిల్స్ పోలీసులు ప్రశాంత్ తోపాటు అతని సోదరుడు మనోహర్ ను కూడా అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. అన్నపూర్ణ స్టూడియో వద్ద వాహనాల ధ్వంసం, దాడి ఘటనలో పోలీసులు.. ఎ-1గా బిగ్‌బాస్-7 విజేత పల్లవి ప్రశాంత్ ను చేర్చగా, ఎ-2గా అతని సోదరుడు మనోహర్, ఎ-3గా అతని స్నేహితుడు వినయ్ ను చేర్చారు. ఎ-4గా ఉన్న ఉప్పల్ మేడిపల్లికి చెందిన సాయికిరణ్, అంకిరావుపల్లి రాజు అనే ఇద్దరు యువకులను ఇప్పటికే పోలీసులు అరెస్ట్ చేశారు.బిగ్‌బాస్‌లో పాల్గొన్న ఇద్దరి కంటెస్టెంట్ల అభిమానుల మధ్య గొడవ జరగడంతో కార్లు, ఆర్‌టిసి బస్సులపై దాడి చేశారు. ఈ దాడిలో కార్లు, ఆరు ఆర్టీసీ బస్సులు ధ్వంసం అయ్యాయి. ఆర్‌టిసి అధికారులు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో బిగ్‌బాస్ విజేత పల్లవి ప్రశాంత్ అతడి అభిమానులపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.

## ఒక రేంజ్‌లో ఆకట్టుకుంటున్న

# 'హను-మాన్' ట్రైలర్





యంగ్ హీరో తేజ సజ్జా నటిస్తున్న పాన్ ఇండియా మూవీ హను-మాన్ ట్రైలర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. జాంబిరెడ్డి సినిమా తర్వాత తేజ, దర్శకుడు ప్రశాంత్ వర్మ క్రేజీ కాంబినేషన్ లో రూపొందిన ఈ సినిమా పట్ల అభిమానుల్లో ఇప్పటికే అంచనాలు పెరిగిపోయాయి. మంగళవారం ఉదయం 11 గంటలకు విడుదలైన ట్రైలర్ లో విజువల్స్, గ్రాఫిక్స్ ఒక రేంజ్ లో ఆకట్టుకుంటున్నాయి.ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ బేనర్ పై వస్తున్న ఈ సినిమాలో మూడు పాటలు ఇప్పటికే విడుదలయ్యాయి. జనవరి 12న విడుదలవుతున్న హను-మాన్..సంక్రాంతి బరిలో నిలిచిన ఆరు పెద్ద సినిమాలను ఢీకొంటోంది. ట్రైలర్ ని చూస్తే, ప్రశాంత్ వర్మ తన సినిమా పట్ల ఎందుకంత కాన్ఫిడెంట్ గా ఉన్నాడో అర్థమవుతుంది. తేజ సజ్జా, అమృత అయ్యర్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమాలో వరలక్ష్మి శరత్ కుమార్ ప్రత్యేక పాత్ర పోషిస్తున్నారు. వినయ్ రాయ్ విలన్ గా చేస్తున్నారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ, మరాఠీ భాషలతోపాటు హను-మాన్ సినిమాని ఇంగ్లీష్, కొరియన్, చైనీస్, స్పానిష్, జపనీస్ భాషల్లోనూ విడుదలకు సిద్ధం చేయడం విశేషం.

## 'జూలియట్.. ఎన్నేళ్ళు అయ్యింది మనం కలిసి'.. ఆసక్తిగా 'డెకాయిట్' టైటిల్ టీజర్




'జూలియట్.. ఎన్నేళ్ళు అయ్యింది మనం కలిసి' అని అడవి శేష్ అడుగగా.. గాయపడిన శృతి హాసన్ చీరకట్టులో తుపాకీ గురిపెట్టింది. ఈ సీన్ చూసేందుకు అదిరిపోంది. అడవి శేష్, శృతి హాసన్ కాంబినేషన్ లో తెలుగు, హిందీ భాషల్లో ఓ మూవీ తెరకెక్కుతున్న విషయం తెలిసిందే.ఈ మూవీకి 'డెకాయిట్' అనే టైటిల్ ను ఖరారు చేశారు మేకర్స్. ఒక ప్రేమ కథ అని క్యాప్షన్ కూడా పెట్టారు. కొద్దిసేపటిక్రితం ఈ సినిమా టైటిట్ టీజర్ ను విడుదల చేశారు.ఇందులో భారీ యాక్షన్ సీన్ జరిగిన తర్వాత అడవి శేష్, శృతి హాసన్ లు ఒకరిని ఒకరు చంపేందుకు తుపాకులు గురిపెట్టడం కనిపిస్తుంది. ఈ టీజర్ లో వీరిద్దరి మధ్య సంభాషణను బట్టి చూస్తే.. గతంలో ప్రేమికులుగా ఉండి..చంపుకునేంత శత్రువులుగా మారినట్లు అర్థమవుతోంది. సరికొత్త జోనర్ తెరకెక్కుతున్న ఈ మూవీ టీజర్ ఆసక్తిగా రేకిస్తుంది. టీజర్ మూవీపై అంచనాలు పెంచేసింది.

## ఓటీటీలో నితిన్ ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్



నితిన్ అభిమానులకు ఓ గుడ్ న్యూస్. యువ హీరో నితిన్, డైనమిక్ హీరోయిన్ శ్రీలీల నటించిన ఎక్స్ ట్రా ఆర్డినరీ మ్యాన్ ఓటీటీలోకి వచ్చేస్తోంది. ఈ నెల మొదటివారంలో విడుదలైన ఎక్స్ ట్రా ఆర్డినరీ మ్యాన్.. అనుకున్నంతగా ఆకట్టుకోలేదు. థియేటర్లలో అంతగా ఆడని ఈ సినిమా, ఓటీటీలోనైనా విజయ ంవంతం అవుతుందేమోనని అభిమానులు ఆశలు పెట్టుకున్నారు. యాంగ్రీ హీరో రాజశేఖర్ మొదటిసారిగా ఈ సినిమాలో కేరక్టర్ రోల్ పోషించారు. నితిన్ సినిమాకు హారిస్ జైరాజ్ సంగీతం అందించడం కూడా ఇదే మొదటిసారి. వక్కం తం వంశీ డైరెక్షన్ లో వచ్చిన ఈ సినిమా ఓటీటీ హక్కులను నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది. సంక్రాంతి కానుకగా సినిమాను స్ట్రీమ్ చేసేందుకు నెట్ ఫ్లిక్స్ సన్నాహాలు చేస్తోంది.

# సంచలనాల 'సలార్'



ప్రభాస్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపుదిద్దుకున్న సలార్ ప్రపంచవ్యాప్తంగా అభిమానులను అలరించేందుకు సిద్ధమైంది. ఈ నెల 22న విడుదల కానున్న సలార్.. అడ్వాన్స్ బుకింగ్స్ లో ఇప్పటికే రికార్డు సృష్టించింది. అమెరికాలో మొదటి మూడురోజుల్లో పది కోట్లకు పైగా వసూలు చేసిన తొలి భారతీయ సినిమా సలార్ కావడం విశేషం.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు సలార్ టికెట్ రేట్లు పెంచుకునేందుకు అనుమతి ఇచ్చాయి. మొదటి పది రోజులు తెలంగాణలో 65 రూపాయలు, ఆంధ్రప్రదేశ్ లో 40 రూపాయల చొప్పున పెంచుకునేందుకు గ్రీన్ సిగ్నల్ లభించింది. మల్టీప్లెక్స్ థియేటర్లలో 100 రూపాయల వరకూ పెంచే అవకాశం ఉంది. తెలంగాణలో అర్థరాత్రి 1 గంటకు బెనిఫిట్ షో ప్రదర్శనకు కూడా అనుమతి లభించింది. మామూలు షోలతోపాటు తెల్లవారుజామున 4 గంటలకు మరొక షో వేసేందుకు కూడా ప్రభుత్వం సరేనంది. సలార్ మూవీకి ఆన్ లైన్లో అడ్వాన్స్ బుకింగ్స్ మంగళవారం రాత్రి ప్రారంభం కాగా, ఒత్తిడి పెరగడంతో సర్వర్లు క్రాష్ అయ్యాయి.

రిపోర్టర్లు కావలెను
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
69 TV తెలుగు
తెలుగు లో రాయగల సమర్థత ,
సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న
తెలంగాణ వీణ తెలుగు దినపత్రిక
మీకు సరైన వేదిక
అన్నీ జిల్లాలు , మండలాలు, నియోజకవర్గాల పరిధిలో
పని చేసేందుకు అవకాశం కలిపిస్తోంది.
వివరాల కొరకు సంప్రదించల్సిన ఫోన్ నెంబర్ లు
email: telanganaveenaofficial@gmail.com
Website: https://telanganaveena.com/
91 90525 22626
91 98485 99616

Published and Printed by Vulloju Srinivas on Behalf of Sri Veena Publications Printed at Telangana Veena Flat N0: 204 Mythri Apartments,Opp Bsnl Office Ecil,Kapra,Med Responsible for Selection of News Under the PRB ACT, Phone number: 040 35668720,RNI Reg N0.TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written